E-KABURU E-PAPER

# ఈ-కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

@ekaburu.com

(తేదీ) 07-07-2025 (వారం) సోమవారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com




తెలంగాణలో 1,07,218 ఇంజనీరింగ్ సీట్లు: ఉన్నత విద్యామండలి ప్రకటన » 2లో

బ్యాంకులకు ఆర్‌బీఐ కీలక సూచనలు » 4లో

ఆకాశ్ అదరహో.. ఇంగ్లాండ్ 271 ఆలౌట్.. రెండో టెస్టులో భారత్ ఘన విజయం » 6లో



పెంపుడు శునకానికి ఐదేళ్లు..» 5లో బర్త్‌డే సెలబ్రేట్ చేసిన బ్యూటీ



టూ వీలర్స్ పెరుగుతాయ్.. ప్యాసింజర్ వాహనాలు తగ్గుతాయ్! » 4లో



# గ్లోబల్ సౌత్'కు అన్యాయం..

## బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ

ప్రపంచస్థాయి సంస్థల్లో వర్ధమాన, వెనుకబడిన దేశాలకు తగిన ప్రాతినిధ్యం లేకపోవడంపై భారత ప్రధాని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు.

- ప్రస్తుత పరిస్థితులకు సరిపోని ఐరాస
- బడుగు దేశాల సమస్యలపై చర్చే లేదు
- బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ వ్యాఖ్యలు



ఈ కబురు: ప్రపంచస్థాయి సంస్థల్లో వర్ధమాన, వెనుకబడిన దేశాలకు తగిన ప్రాతినిధ్యం లేకపోవడంపై భారత ప్రధాని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని మరింత సమ్మిళితంగా, బహుళ ధ్రువ సంస్థలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని చెప్పారు. 'గ్లోబల్ సౌత్'గా వ్యవహరిస్తున్న వెనుకబడిన దేశాలకు మరింత ప్రాధాన్యం లభించాల్సి ఉందని తెలిపారు. ఆదివారం బ్రెజిల్‌లోని రియో డి జనైరో నగరంలో జరిగిన 17వ బ్రిక్స్ కూటమి సదస్సులో ఆయన ప్రసంగించారు. ఈ సదస్సుకు కీలక నేతలైన రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ గైర్హాజరు కావడం గమనార్హం.

## పాలమూరు రైతులను మోసం చేసే కుట్ర జరుగుతోంది: మంత్రి ఉత్తమ్



**ఈ కబురు: పాలమూరు రైతులను మోసం చేసే కుట్ర జరుగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. కల్వకుర్తి లిఫ్ట్ ఎప్పుడు ఆన్ చేయాలో తమకు తెలుసని చెప్పారు. కుంగే బ్యారేజీలకు నీళ్లు ఎత్తిపోయాలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌పాలనలో రైతులు బాగుంటే ఓర్వలేకపోతున్నారా అని నిలదీశారు.**

నిరంతరం రాష్ట్రంలో రైతులను మోసం చేయాలని, రైతులను ఆందోళనకు గురి చేయాలని బీఆర్ఎస్ కుట్రలకు పాల్పడుతోందన్నారు. కుట్రపూరితమైన అబద్ధాలు ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు. అబద్ధాలను గోబెల్స్‌కు మించి ప్రచారం చేయటం మాజీ మంత్రి హరీష్‌రావుకు అలవాటైపోయిందని ఎద్దేవా చేశారు. పంట వేసేటప్పుడు రైతులను ఆదుకునే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానిది. ప్రతి పంట సీజన్లో రైతులను ఆందోళనకు గురి చేసి, గందరగోళపరచాలనే దుర్బుద్ధి బీఆర్ఎస్ నేతలదని చెప్పారు. నిరుడు వానాకాలంతో పాటు ఇటీవలి యాసంగిలో భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రైతులు రికార్డు స్థాయిలో వరి పంట సాగు చేశారని తెలిపారు. ఆ విషయాన్ని మరిచిపోయి హరీష్‌రావు తప్పుడు మాటలు మాట్లాడుతున్నారు. యాసంగి సీజన్‌కు ముందు కూడా బీఆర్ఎస్ ఇలాంటి అబద్ధాలు మాట్లాడిందని చెప్పారు. రైతులోకాన్ని ఆందోళనకు గురి చేయాలని అప్పుడు కూడా కుటిల ప్రయత్నాలు చేశారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు.

తరువాయి 2లో

## పరిహారం దాతృత్వం కాదు.. బాధ్యత



సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్‌నాథ్ ,పునరావాసాన్ని ఆర్థిక లావాదేవీగా చూడొద్దు ,'వాయిస్ ఫర్ వాయిస్ లెస్' కార్యక్రమంలో ప్రసంగం ,కార్యక్రమంలో పాల్గొన్న ఏసీజే జస్టిస్ సుజోయ్‌పాల్, న్యాయమూర్తులు

» 2లో

# హిమాచల్‌లో 75 మరణాలు..

## వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ విధింపు

**ఈ కబురు,సిమ్లా: హిమాచల్ ప్రదేశ్‌లో వర్ష బీభత్సం కొనసాగుతోంది. ఎడతెరిపిలేని భారీ వర్షా ల కారణంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక, హిమాచల్‌లోని మండి జిల్లాలో భారీ వర్షా ల కారణంగా మరణాల వారి సంఖ్య 75కు చేరుకుంది. మరోవైపు.. పలు జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షా లు పడే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ విధించింది.**

**హిమాచల్ ప్రదేశ్‌లో ఒక్క రోజులో 115-204 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. 204 మిల్లీ మీటర్లు అతి తీవ్ర వర్షపాతం కిందకు వస్తుంది. దీంతో, రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన రహదారులపై కొండచరియలు విరిగిపడ్డాయి. దాదాపు 240 రహదారులపై రాకపోకలు కష్టంగా మారినట్లు అధికారులు వెల్లడించారు. ఆకస్మిక వరదలు, కుంభవృష్టితో పరిస్థితి దారుణంగా మారింది. ఎడతెరిపిలేని వర్షం కారణంగా చాలా చోట్ల సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. వీటిల్లో ఒక్క మండి జిల్లాలోనే 176 మార్గాలున్నాయి.**



తరువాయి 2లో

## 'రెండు తలల పాము'తో మస్క్ ఎలక్షన్ 'వెర్రి'!

**వాషింగ్టన్: అమెరికా రాజకీయాల్లో కీలక మలుపు అంటూ,. ప్రపంచ కుబేరుడు, టెక్ దిగ్గజం ఎలాన్ మస్క్ రాజకీయ రంగంలోకి వస్తున్నానంటూ ఆయన స్వయంగా షేర్ చేసిన కొత్త పార్టీ ప్రకటన.. తాజాగా పెద్ద చర్చకు దారి తీసింది.**

**'ది అమెరికా పార్టీ' అనే పేరుతో మూడో రాజకీయ శక్తిని ప్రకటించిన మస్క్, ఆ పార్టీకి రెండు తలల పాము మీమ్‌ను షేర్ చేశారు. కానీ మస్క్ నిజంగానే కొత్త పార్టీని పెట్టారా.. ?లేక జనాల్ని వెర్రివాళ్లను చేయడానికే ఇలా చేశారా అనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.**

**ఎందుకంటే.. అమెరికన్ చట్టాల ప్రకారం..ఆయన అధ్యక్షుడిగా ఎన్నికల బరిలోకి దిగేందుకు అనర్హులు. దీంతో మస్క్ కొత్త పార్టీపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మస్క్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికల్లో పోటీ చేస్తారా? లేదంటే.. కొత్త పార్టీ లేదు. ఏమీ లేదు. తూచ్ అని పక్కకు తప్పుకుంటారా? అని చూడాల్సి ఉండగా..**

### మస్క్ సౌతాఫ్రికన్ పౌరుడు

**మస్క్ 2028లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్నా, అమెరికన్ రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆయన అనర్హులు. ప్రస్తుత అమెరికా**



**రాజ్యాంగాల ప్రకారం.. ఆర్టికల్ 2, సెక్షన్ 1 ప్రకారం.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు సదరు అభ్యర్థి అమెరికా పౌరుడై ఉండాలి. తద్వారా మస్క్‌కు అర్హత లేదు. కారణం ఆయన జన్మస్థలం దక్షిణాఫ్రికా కావడం.**

తరువాయి 3లో

## రాష్ట్రంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం



రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదలకు 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

» 3లో

## ప్రభుత్వం స్పందించకపోతే రైతులతో వెళ్లి మోటార్లు ఆన్ చేస్తాం: హరీశ్‌రావు హెచ్చరిక



**ఈ కబురు,హైదరాబాద్: కన్నెపల్లి, కల్వకుర్తి వద్ద మోటార్లను ఆన్ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నీటి విలువ తెలియని వాళ్లు పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. తమ పార్టీ నేతలపై కోపంతో రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారన్నారు. "మేడిగడ్డ నుంచి 73,600 క్యూసెక్కుల ప్రవాహం ఉంది. నీటిని తీసుకునే అవకాశం ఉన్నా.. ఎందుకు తీసుకోవట్లేదు?. నీటిని ఎత్తిపోసేందుకు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు. మోటార్లు ఆన్ చేస్తే 15 జిల్లాలకు సాగునీరు అందుతుంది. ఎస్సారెస్పీ కింద పంటలు వేయాలా.. వద్దా? అని రైతులు ఆలోచిస్తున్నారు. మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు చేయడానికి ప్రభుత్వం ఎందుకు ఆలోచిస్తోంది. పోలవరంలో డయాఫ్రంవాల్ కొట్టుకుపోతే అక్కడికి ఎన్‌డీఎస్ఏ ఎందుకు పోలేదు? ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిపోతే ఎందుకు రాలేదు?**

తరువాయి 2లో



## శ్రీశైలం క్రస్ట్ గేట్లన్నీ ఐదేళ్లకైనా మార్చాల్సిందే

**లేదంటే తుంగభద్ర పరిస్థితే: కన్నయ్యనాయుడు**
**10వ గేటు లీకేజీతో ప్రస్తుతానికి ముప్పులేదు**
**శ్రీశైలం డ్యాంను పరిశీలించిన గేట్ల నిపుణుడు**
**నేడు గోదారి పరీవాహక ప్రాంతాల్లో కుంభవృష్టి**
**పోలవరం నుంచి 2,23,309 క్యూసెక్కుల నీరు విడుదల**

నంద్యాల, ఈ కబురు: శ్రీశైలం జలాశయంలో 10వ గేటు లీకేజీతో ప్రస్తుతానికి ఎలాంటి ప్రమాదం లేదని రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్, గేట్ల నిపుణుడు కన్నయ్యనాయుడు చెప్పారు. అయితే ఐదేళ్లకైనా ఉన్న 12 క్రస్ట్ గేట్లన్నింటినీ మార్చాల్సిందేనని స్పష్టంచేశారు. ఆదివారం ఆయన జలాశయాన్ని, గేట్లను ఆయన పరిశీలించారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. గేట్ల నుంచి ప్రస్తుతం 10శాతం కంటే తక్కువ లీకేజీ ఉందని తెలిపారు.

తరువాయి2లో



కృత్రిమ కొరత సృష్టించింది ఎవరో వెంటనే విచారణ జరిపించాలి: కేటీఆర్ » 2లో

మొదటి పేజీ తరువాయి

# 'గ్లోబల్ సౌత్'కు అన్యాయం.. బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ






ఈ కబురు: ప్రపంచస్థాయి సంస్థల్లో వర్ధమాన, వెనుకబడిన దేశాలకు తగిన ప్రాతినిధ్యం లేకపోవడంపై భారత ప్రధాని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని మరింత సమ్మిళితంగా, బహుళ ధ్రువ సంస్థలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని చెప్పారు. 'గ్లోబల్ సౌత్'గా వ్యవహరిస్తున్న వెనుకబడిన దేశాలకు మరింత ప్రాధాన్యం లభించాల్సి ఉందని తెలిపారు. ఆదివారం బ్రెజిల్‌లోని రియో డి జనైరో నగరంలో జరిగిన 17వ బ్రిక్స్ కూటమి సదస్సులో ఆయన ప్రసంగించారు. ఈ సదస్సుకు కీలక నేతలైన రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ గైర్హాజరు కావడం గమనార్హం. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాలు అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలు కారణంగా ప్రపంచ స్థాయి సంస్థల్లో గ్లోబల్ సౌత్ దేశాలు బాధితులుగా మిగులుతున్నాయని అభిప్రాయపడ్డారు. అభివృద్ధి, వనరుల పంపిణీ, భద్రత వంటి విషయాల్లో చిన్నచూపునకు గురవుతున్నాయని తెలిపారు. 20వ శతాబ్దంలో ఏర్పాటయిన ప్రపంచస్థాయి సంస్థల్లో మూడింట రెండో వంతు మానవ జాతికి తగిన ప్రాతినిధ్యమే లేకుండా పోతోందని ఆరోపించారు.

''ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ఎంతగానే సహకరిస్తున్న దేశాలకు విధాన నిర్ణయాలు తీసుకునే సమయంలో తగిన స్థానం ఉండడం లేదు. ఇది కేవలం ప్రాతినిధ్యానికి సంబంధించిన సమస్యే కాదు.. ఆయా సంస్థల విశ్వసనీయత, సమర్థతకు సంబంధించినది కూడా. గ్లోబల్ సౌత్ దేశాలకు ప్రాతినిధ్యం లేని సంస్థలను ప్రపంచస్థాయి సంస్థలు అంటే..అవి సిమ్ కార్డు ఉండి నెట్ వర్క్‌లేని మొబైల్ ఫోన్లు లాంటివి'' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ప్రపంచస్థాయి సంస్థ అయిన ఐక్యరాజ్యసమితిపై అభిప్రాయం చెబుతూ అది 21వ శతాబ్దపు సవాళ్లను ఎదుర్కొనలేకపోతోందని చెప్పారు. ''ప్రపంచంలో పలుచోట్ల జరుగుతున్న యుద్ధాలు, కరోనా వంటి మహమ్మారులు, ఆర్థిక సంక్షోభం, సైబర్ నేరాలు, అంతరిక్షంలోని సమస్యలకు ఈ సంస్థల వద్ద సమాధానాలు లేవ''ని ప్రధాని అన్నారు. నూతన సమ్మిళిత ప్రపంచ వ్యవస్థను నెలకొల్పాలంటే ముందుగా ఇప్పుడున్న ప్రపంచస్థాయి సంస్థలను సంపూర్ణంగా ప్రక్షాళన చేయాల్సి ఉందని అన్నారు.పరిపాలన వ్యవస్థ, ఓటింగ్ హక్కులు, నాయకత్వ స్థానాల్లో మార్పులు ఉండాలని చెప్పారు. బ్రిక్స్‌లో కూడా మరిన్ని దేశాలను కలుపుకోవాలని, కాలానికి తగ్గట్టుగా ఈ కూటమి కూడా మారుతుందని నిరూపించాలని అభిప్రాయపడ్డారు. కృత్రిమ మేధ(ఏఐ)ను అన్ని దేశాలకు అందుబాటులో ఉంచడంపైనా ప్రధాని మోదీ మాట్లాడారు. ''సాంకేతిక పరిజ్ఞానం ప్రతి వారం మారుతోంది. కానీ ఓ ప్రపంచ స్థాయి సంస్థ మాత్రం దీనిని ఎనిమిదేళ్లకు ఒకసారయినా అప్‌డేట్ చేసేందుకు ఇష్టపడడం లేదు. 20వ శతాబ్దపు టైప్‌రైటర్ల మీద 21వ శతాబ్దం సాఫ్ట్‌వేర్ పనిచేయదు'' అని వ్యాఖ్యానించారు. భారత్ మాత్రం నిర్మాణాత్మక సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ పరిపాలన, శాంతి, భద్రత, కృత్రిమ మేధ రంగాల్లో సహకారం అందిస్తుందన్నారు.

**పహల్గామ్ ఉగ్రదాడి ప్రస్తావన**

ఉగ్రవాదం పహల్గామ్ దాడి అంశాలనూ మోదీ తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఉగ్రవాదం ప్రపంచమానవాళి ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్ అని పేర్కొన్న ఆయన, పహల్గామ్ ఉగ్రదాడి సమస్త మానవాళిపై జరిగిన దాడి అన్నారు. కాగా, అర్జెంటినా పర్యటన ముగించుకొని బ్రెజిల్ చేరుకున్న మోదీకి రియో డి జనైరోలో భారతీయులు ఘనంగా స్వాగతం పలికారు.

మొదటి పేజీ తరువాయి

# పాలమూరు రైతులను మోసం చేసే కుట్ర జరుగుతోంది: మంత్రి ఉత్తమ్



ఈ కబురు: పాలమూరు రైతులను మోసం చేసే కుట్ర జరుగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. కల్వకుర్తి లిఫ్ట్ ఎప్పుడు ఆన్ చేయాలో తమకు తెలుసని చెప్పారు. కుంగే బ్యారేజీలకు నీళ్లు ఎత్తిపోయాలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌పాలనలో రైతులు బాగుంటే ఓర్వలేకపోతున్నారా అని నిలదీశారు. నిరంతరం రాష్ట్రంలో రైతులను మోసం చేయాలని, రైతులను ఆందోళనకు గురి చేయాలని బీఆర్ఎస్ కుట్రలకు పాల్పడుతోందన్నారు. కుట్రపూరితమైన అబద్ధాలు ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు. అబద్ధాలను గోబెల్స్‌కు మించి ప్రచారం చేయటం మాజీ మంత్రి హరీష్ రావుకు అలవాటైపోయిందని ఎద్దేవా చేశారు. పంట వేసేటప్పుడు రైతులను ఆదుకునే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానిది. ప్రతి పంట సీజన్లో రైతులను ఆందోళనకు గురి చేసి, గందరగోళపరచాలనే దుర్బుద్ధి బీఆర్ఎస్ నేతలదని చెప్పారు. నిరుడు వానాకాలంతో పాటు ఇటీవలి యాసంగిలో భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రైతులు రికార్డు స్థాయిలో వరి పంట సాగు చేశారని తెలిపారు. ఆ విషయాన్ని మరిచిపోయి హరీష్‌రావు తప్పుడు మాటలు మాట్లాడుతున్నారు. యాసంగి సీజన్‌కు ముందు కూడా బీఆర్ఎస్ ఇలాంటి అబద్ధాలు మాట్లాడిందని చెప్పారు. రైతులోకాన్ని ఆందోళనకు గురి చేయాలని అప్పుడు కూడా కుటిల ప్రయత్నాలు చేశారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు.

గత వానాకాలంలో రాష్ట్రంలోని రైతులు 66.7 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేసి 153.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. యాసంగిలో 60 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తే.. 130 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించిన ఘనత తెలంగాణ రైతులదని తెలిపారు. దేశ చరిత్రలోనే ఒకే ఏడాదిలో 283 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సాధించిన రికార్డు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందన్నారు. తెలంగాణ రైతులు దేశానికి ఆదర్శంగా నిలిస్తే ఓర్వలేని గుణం బీఆర్ఎస్‌లీడర్లదన్నారు. పదేండ్లలో తాము చేసిన తప్పులు, దుర్మార్గాలకు ప్రజలకు క్షమాపణలు చెప్పాల్సింది పోయి.. మేడిగడ్డ, కల్వకుర్తి అంటూ ఇప్పటికీ రైతులను మోసం చేయాలని చూస్తున్నారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. ''బీఆర్ఎస్ అసమర్థత, నిర్లక్ష్యం, నిర్వాకం కారణంగానే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయింది. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కూడా ఇప్పటికీ ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయి. సీకెంట్ ఫైల్స్ టెక్నాలజీతో మేడిగడ్డ నిర్మాణం చేపట్టిన విషయాన్ని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ తప్పు బట్టింది. మేడిగడ్డ మాదిరిగానే అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను అదే సీకెంట్ ఫైల్స్ ఫౌండేషన్ టెక్నాలజీతో నిర్మించటంతో ప్రమాదకరంగా మారాయి. అవి అక్కరకు రాని పరిస్థితిలోనే ఉన్నాయి.'' అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

**అబద్ధాలను గోబెల్స్‌కు మించి ప్రచారం చేయడం హరీశ్‌రావుకు అలవాటు**

మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. రైతులు బాగుంటే భారత రాష్ట్ర సమితి నేతలు ఓర్వలేకపోతున్నారా? అని ప్రశ్నించారు. ''కుంగిన బ్యారేజీల్లో నీళ్లు ఎత్తిపోయాలా ?అబద్ధాలను గోబెల్స్‌కు మించి ప్రచారం చేయటం హరీశ్‌రావుకు అలవాటు. రాష్ట్రంలో వానాకాలం, యాసంగిలో రికార్డు స్థాయిలో వరి దిగుబడి వచ్చింది. కల్వకుర్తి లిఫ్ట్ ఎప్పుడు ఆన్ చేయాలో మాకు తెలుసు'' అని ఉత్తమ్ వ్యాఖ్యానించారు. కన్నెపల్లి, కల్వకుర్తి వద్ద మోటార్లను ఆన్ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని హరీశ్‌రావు ఆదివారం మధ్యాహ్నం విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీటి విలువ తెలియని వాళ్లు పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. తమ పార్టీ నేతలపై కోపంతో రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారన్నారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ఉత్తమ్ స్పందించారు.

మొదటి పేజీ తరువాయి

# పరిహారం దాతృత్వం కాదు.. బాధ్యత

ఈ కబురు, హైదరాబాద్: లైంగిక బాధితులైన చిన్నారులకు అందించే పరిహారం దాతృత్వం కాదని.. అది బాధ్యతని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్‌నాథ్ స్పష్టం చేశారు. డిజిటలైజేషన్ దుష్ప్రభావాలను ఎదుర్కొనేందుకు బలమైన చట్టాలు రూపొందించాలన్నారు. ఆన్‌లైన్ గ్రూమింగ్, సైబర్ బెదిరింపులు, లైంగిక వేధింపులు సవాళ్లు విసురుతున్నాయని.. వాటిపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. దీర్ఘకాలిక సంరక్షణ అందించే కుటుంబ, సమాజ మద్దతు వ్యవస్థలను నిర్మించాలని సూచించారు. పోలీసులు, ప్రాసిక్యూటర్లు, వైద్యులు, మనస్తత్వవేత్తలు, న్యాయాధికారులు.. సానుభూతి, సున్నితత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. బలహీనులు, అవసరమైన వారికి రక్షణగా నిలిచి.. ప్రతి చిన్నారికి జవాబుదారీగా ఉండాలని కోరారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన 'వాయిస్ ఫర్ ది వాయిస్‌లెస్' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'అలహాబాద్ హైకోర్టులో జువెనైల్ జస్టిస్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఐదేళ్లు పనిచేసిన సమయంలో చిన్నారుల ఇబ్బందులు తెలుసుకొనే అవకాశం లభించింది. బాధిత చిన్నారులకు న్యాయం, పునరావాసం అందించాలి. పోక్సో చట్టం, పిల్లల రక్షణ వ్యవస్థలను బలోపేతం చేయాలి. ముందుగా సమస్య సంక్లిష్టతను గుర్తించాలి. లైంగిక వేధింపులకు గురైన బాలలు తక్షణం వారికి జరిగిన గాయం నుంచి మాత్రమే బాధపడరు. వారిని రక్షించడానికి ఉద్దేశించిన వ్యవస్థలతో తరచుగా తిరిగి గాయపడుతుంటారు. అటువంటి పిల్లలకు న్యాయం అంటే నిందితులకు శిక్ష మాత్రమే కాదు.. బాధితులకు శారీరక, మానసిక వైద్యంతోపాటు భవిష్యత్‌పై ఆశను పునరుద్ధరించాలి'అని జస్టిస్ విక్రమ్‌నాథ్ చెప్పారు.

**పోక్సో ఓ మైలురాయి..**

'లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం (పోక్సో-2012) తీసుకురావడం ఓ మైలురాయి. ఇది పిల్లల హక్కులను నివేదిస్తుంది. సాక్ష్యాల నమోదు, దర్యాప్తు, విచారణ కోసం బాధితులకు స్నేహపూర్వక విధానాన్ని కల్పిస్తుంది. అయితే చట్టాలు ఎంత మంచి ఉద్దేశంతో ఉన్నా వాటి అమలు తీరు కూడా పగడ్బందీగా ఉండాలి. మానసిక మద్దతు, ఉచిత న్యాయం, పునరావాసం, పునరేకీకరణకు కొత్త పథకాలు కొనసాగించాలి. తెలంగాణలో భరోసా కేంద్రాల ఏర్పాటు అభినందనీయం. పోలీసులు, వైద్య నిపుణులు, న్యాయ సాయం, మానసిక ఆరోగ్య నిపుణులను ఒకేచోట అందించడంలో వాటి పాత్ర ప్రశంసనీయం.

భరోసా కేంద్రంలోకి అడుగుపెట్టే బాధిత చిన్నారికి పోలీస్‌స్టేషన్‌లోకో లేక ఆస్పత్రిలోకో అడుగుపెట్టిన భావన కలగదు. భద్రత, వైద్య సాయం కోసం వచ్చామన్న ఉద్దేశంతో ఉంటారు. ఇలాంటి కేంద్రాలను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. పోలీసులు, న్యాయాధికారులు, బాలల సంక్షేమ కమిటీలు, జువెనైల్ జస్టిస్ బోర్డులు, వైద్య సిబ్బంది, బాలల మనస్తత్వవేత్తలు, ఎన్‌జీవోలు అంతా కలసి పనిచేయాలి. ఈ ప్రయత్నంలో విధాన సంస్కరణలు అవసరం'అని జస్టిస్ విక్రమ్‌నాథ్ పేర్కొన్నారు.

**లోటుపాట్లను అధిగమించాలి..**

'పోక్సో కేసుల విచారణలో జాప్యం, పథకాల అమల్లో ఆలస్యం, సిబ్బంది లేమి లాంటి లోటుపాట్లను అధిగమించాలి. చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టుల ఆవశ్యకతను సుప్రీంకోర్టు పలుమార్లు నొక్కిచెప్పింది. తాజా గణాంకాలను పరిశీలిస్తే కేసుల పెండింగ్‌తోపాటు దోషుల నిర్ధారణ రేటు ఆందోళన కలిగిస్తోంది. చట్టాలు ఎన్ని ఉన్నాయనేది కాదు.. వాటిని ఎంత సమర్థంగా అమలు చేస్తున్నామనేది ముఖ్యం. కోర్టుల్లో చిన్నారులకు మౌలిక సదుపాయాలున్నాయా? న్యాయసాయానికి న్యాయవాదులు సిద్ధంగా ఉన్నారా అన్నది సమీక్షించుకోవాలి. చట్టాన్ని మించిన బాధ్యత న్యాయమూర్తులపైనా ఉంది.

ప్రతి కేసును సానుభూతితో పరిష్కరించాలి. విచారణను ఇన్ కెమెరా (ఎవరూ లేకుండా)లో నిర్వహించాలి. ప్రశ్నలను జాగ్రత్తగా అడగాలి. చిన్నారి మనల్ని విశ్వసించేలా చూడాలి. బాధిత చిన్నారుల సంరక్షణలో లీగల్ సర్వీసెస్ అథారిటీ పాత్ర కీలకం. నల్సా, రాష్ట్ర పథకాలు బాధితులకు సత్వరం అందేలా చూడాలి'అని వివరించారు. ఏసీజే జస్టిస్ సుజోయ్‌పాల్, జస్టిస్ శామ్‌కోషి, అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, రిజిస్ట్రార్లు, పీపీ పల్లె నాగేశ్వర్‌రావు, రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సంస్థ సభ్య కార్యదర్శి పంచాక్షరి, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

## తెలంగాణలో 1,07,218 ఇంజినీరింగ్ సీట్లు: ఉన్నత విద్యామండలి ప్రకటన



**ఈ కబురు,హైదరాబాద్: తెలంగాణ ఈఏపీసెట్ వెబ్ ఆప్షన్ల నమోదు ప్రారంభం నేపథ్యంలో ఉన్నత విద్యామండలి కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలో ఎన్ని ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి? వాటిలో భర్తీ చేసే సీట్ల వివరాలను వెల్లడించింది. రాష్ట్రంలో మొత్తంగా 171 ఇంజినీరింగ్ కళాశాలల్లో 1,07,218 సీట్లు భర్తీ చేయనున్నట్లు తెలిపింది. వీటిలో కన్వీనర్ కోటా (70శాతం) కింద 76,795 సీట్లు భర్తీ చేస్తున్నట్లు స్పష్టం చేస్తూ ప్రత్యేక జాబితాను విడుదల చేసింది.**

**మరోవైపు, సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు జులై 8వ తేదీ ఆఖరి గడువు అని తెలిపింది. అడ్మిషన్ల కోసం 95,654మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నారని.. 76,494మంది సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరయ్యారని తెలంగాణ సాంకేతిక విద్య కమిషనర్, టీజీ ఈఏపీసెట్ కన్వీనర్ ఎ. శ్రీదేవసేన ఓ ప్రకటనలో తెలిపారు. కన్వీనర్ కోటాలో బ్రాంచ్‌ల వారీగా అందుబాటులో ఉన్న సీట్ల వివరాలను ఈ కింది పీడీఎఫ్‌లో చూడొచ్చు.**

# ప్రభుత్వం స్పందించకపోతే రైతులతో

## వెళ్లి మోటార్లు ఆన్ చేస్తాం: హరీశ్‌రావు హెచ్చరిక

ఈ కబురు,హైదరాబాద్: కన్నెపల్లి, కల్వకుర్తి వద్ద మోటార్లను ఆన్ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నీటి విలువ తెలియని వాళ్లు పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. తమ పార్టీ నేతలపై కోపంతో రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారన్నారు. ''మేడిగడ్డ నుంచి 73,600 క్యూసెక్కుల ప్రవాహం ఉంది. నీటిని తీసుకునే అవకాశం ఉన్నా.. ఎందుకు తీసుకోవట్లేదు?. నీటిని ఎత్తిపోసేందుకు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు. మోటార్లు ఆన్ చేస్తే 15 జిల్లాలకు సాగునీరు అందుతుంది. ఎస్సారెస్పీ కింద పంటలు వేయాలా.. వద్దా? అని రైతులు ఆలోచిస్తున్నారు. మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు చేయడానికి ప్రభుత్వం ఎందుకు ఆలోచిస్తోంది. పోలవరంలో డయాఫ్రంవాల్ కొట్టుకుపోతే అక్కడికి ఎన్‌డీఎస్‌ఏ ఎందుకు పోలేదు? ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిపోతే ఎందుకు రాలేదు?కన్నెపల్లి, కల్వకుర్తి మోటార్లు ఆన్ చేయకపోతే రైతులతో కలసి ఉద్యమిస్తాం. శ్రీశైలానికి వరద వచ్చి 36 రోజులైనా కల్వకుర్తి మోటార్లు ఆన్ చేయలేదు. రెండు రోజుల్లో శ్రీశైలం గేట్లు ఎత్తే అవకాశం ఉంది. వెంటనే ఆన్ చేస్తారో.. లేదో ప్రభుత్వం ఆలోచించుకోవాలి. ఉత్తర తెలంగాణలో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే సాగు, తాగునీటి ఇబ్బంది వచ్చే అవకాశం ఉంది. వెంటనే కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లు ఆన్ చేయాలి. కాళేశ్వరం కింద లక్షలాది ఎకరాలకు నీరు అందించాలి. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే కేసీఆర్ నాయకత్వంలో కదులుతాం. అన్ని జిల్లాల రైతులతో వెళ్లి కన్నెపల్లి మోటార్లు ఆన్ చేస్తాం. పరిస్థితి తీవ్రస్థాయికి చేరకముందే కళ్లు తెరిచి రైతులకు సాగునీరు ఇవ్వాలి. కేసీఆర్ ఆదేశాలతోనే ప్రెస్‌మీట్ పెట్టాం. ఆయనే నాయకత్వం వహిస్తానని చెప్పారు. ప్రభుత్వం నీళ్లు ఇస్తే మంచిది. మోటార్లు ఆన్ చేసి నీళ్లు ఎత్తిపోయకుంటే రైతులతో కదులుతాం. వారి ప్రయోజనాల కోసం ఎంతవరకైనా పోరాడతాం. రాష్ట్ర, రైతుల ప్రయోజనాల కోసం పోరాటం చేస్తామని కేసీఆర్ చెప్పారు.'' అని హరీశ్‌రావు తెలిపారు.

# శ్రీశైలం క్రస్ట్ గేట్లన్నీ ఐదేళ్లకైనా మార్చాల్సిందే

నంద్యాల, ఈ కబురు: శ్రీశైలం జలాశయంలో 10వ గేటు లీకేజీతో ప్రస్తుతానికి ఎలాంటి ప్రమాదం లేదని రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్, గేట్ల నిపుణుడు కన్నయ్యనాయుడు చెప్పారు. అయితే ఐదేళ్లకైనా ఉన్న 12 క్రస్ట్ గేట్లన్నింటినీ మార్చాల్సిందేనని స్పష్టంచేశారు. ఆదివారం ఆయన జలాశయాన్ని, గేట్లను ఆయన పరిశీలించారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. గేట్ల నుంచి ప్రస్తుతం 10శాతం కంటే తక్కువ లీకేజీ ఉందని తెలిపారు. క్రమం తప్పకుండా రేడియల్ క్రస్ట్ గేట్లకు పెయింటింగ్ చేయాలని సూచించారు. ఐదేళ్లకైనా అన్ని గేట్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని.. లేకపోతే తుంగభద్ర డ్యాం పరిస్థితే ఇక్కడా ఏర్పడే ప్రమాదం ఉందని చెప్పారు. ప్లంజ్ పూల్ వద్ద గొయ్యితో జలాశయానికి ఎలాంటి ప్రమాదం లేదన్నారు. ప్రభుత్వం జలాశయానికి, క్రస్ట్‌గేట్ల నిర్వహణకు తగిన స్థాయిలు నిధులు కేటాయించాలని కోరారు. గేట్ల తీరుపై అధికారులతో కలిసి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తానని చెప్పారు.



మొదటి పేజీ తరువాయి

# హిమాచల్‌లో 75 మరణాలు..

## వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ విధింపు

ఈ కబురు,సిమ్లా: హిమాచల్ ప్రదేశ్‌లో వర్ష బీభత్సం కొనసాగుతోంది. ఎడతెరిపిలేని భారీ వర్షాల కారణంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక, హిమాచల్‌లోని మండి జిల్లాలో భారీ వర్షాల కారణంగా మరణాల వారి సంఖ్య 75కు చేరుకుంది. మరోవైపు.. పలు జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ విధించింది.హిమాచల్ ప్రదేశ్‌లో ఒక్క రోజులో 115204 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. 204 మిల్లీ మీటర్లు అతి తీవ్ర వర్షపాతం కిందకు వస్తుంది. దీంతో, రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన రహదారులపై కొండచరియలు విరిగిపడ్డాయి. దాదాపు 240 రహదారులపై రాకపోకలు కష్టంగా మారినట్లు అధికారులు వెల్లడించారు. ఆకస్మిక వరదలు, కుంభవృష్టితో పరిస్థితి దారుణంగా మారింది. ఎడతెరిపిలేని వర్షం కారణంగా చాలా చోట్ల సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. వీటిల్లో ఒక్క మండి జిల్లాలోనే 176 మార్గాలున్నాయి.

**రెడ్ అలర్ట్ జారీ..**

హిమాచల్ ప్రదేశ్‌లోని కంగ్రా, సిర్మార్, మండి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. రెడ్ అలర్ట్ విధించింది. అలాగే, రానున్న 24 గంటల్లో చంబా, కంగ్రా, మండి, శిమ్లా, సిర్మార్ జిల్లాల్లో మెరుపు వరదలు రావొచ్చని హెచ్చరించింది. ఉనా, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, చంబా, శిమ్లా, కుల్లు జిల్లాలో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. చాలా చోట్ల కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉందన్నారు. బలహీనమైన నిర్మాణాల్లో ప్రజలను ఉండొద్దని హెచ్చరించారు. మరోవైపు.. సహాయక చర్యల్లో ఐటీబీపీ దళాలు పాల్గొంటున్నాయి.

# కృత్రిమ కొరత సృష్టించింది ఎవరో వెంటనే విచారణ జరిపించాలి: కేటీఆర్

ఈ కబురు,హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతు భరోసా, రైతు రుణమాఫీ మాత్రమే కాదు.. ఎరువులకు కూడా కరవొచ్చిందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. అప్పు తెచ్చి వ్యవసాయం చేద్దామన్నా.. కనీసం ఎరువు బస్తా ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని దుయ్యబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.94 లక్షల మెట్రిక్ టన్నుల లోటు ఎందుకు ఉందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. 266 రూపాయలు ఉండాల్సిన యూరియా బస్తా ధర.. ఇప్పుడు రూ .325కి చేరిందని, ఇందుకు కారణం ఏమిటని నిలదీశారు. కృత్రిమ కొరత సృష్టించింది ఎవరో వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.



# 'రెండు తలల పాము'తో మస్క్ ఎలక్షన్ 'వెర్రి'!



వాషింగ్టన్: అమెరికా రాజకీయాల్లో కీలక మలుపు అంటూ,. ప్రపంచ కుబేరుడు, టెక్ దిగ్గజం ఎలాన్ మస్క్ రాజకీయ రంగంలోకి వస్తున్నానంటూ ఆయన స్వయంగా షేర్ చేసిన కొత్త పార్టీ ప్రకటన.. తాజాగా పెద్ద చర్చకు దారి తీసింది. 'ది అమెరికా పార్టీ' అనే పేరుతో మూడో రాజకీయ శక్తిని ప్రకటించిన మస్క్, ఆ పార్టీకి రెండు తలల పాము మీమ్‌ను షేర్ చేశారు. కానీ మస్క్ నిజంగానే కొత్త పార్టీని పెట్టారా.. ?లేక జనాల్ని వెర్రివాళ్లను చేయడానికే ఇలా చేశారా అనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఎందుకంటే.. అమెరికన్ చట్టాల ప్రకారం..ఆయన అధ్యక్షుడిగా ఎన్నికల బరిలోకి దిగేందుకు అనర్హులు. దీంతో మస్క్ కొత్త పార్టీపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మస్క్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికల్లో పోటీ చేస్తారా? లేదంటే.. కొత్త పార్టీ లేదు. ఏమీ లేదు. తూచ్ అని పక్కకు తప్పుకుంటారా? అని చూడాల్సి ఉండగా..

**మస్క్ సౌతాఫ్రికన్ పౌరుడు**

మస్క్ 2028లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్నా, అమెరికన్ రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆయన అనర్హులు. ప్రస్తుత అమెరికా రాజ్యాంగాల ప్రకారం.. ఆర్టికల్ 2, సెక్షన్ 1 ప్రకారం.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు సదరు అభ్యర్థి అమెరికా పౌరుడై ఉండాలి. తద్వారా మస్క్‌కు అర్హత లేదు. కారణం ఆయన జన్మస్థలం దక్షిణాఫ్రికా కావడం.

**మస్క్ పార్టీపై సవాలక్ష ప్రశ్నలు**

ఈ నేపథ్యంలో, మస్క్ పార్టీ విస్తరణకు ముందు వ్యతిరేక వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. ఆయన మాత్రం అధ్యక్ష పదవిపై నిర్ణయం వచ్చే ఏడాది చెబుతానంటూ ట్వీట్ చేశారు. ఇంతకీ.. మస్క్ టార్గెట్ ఏంటి? అమెరికాను పాలించాలని చూస్తున్నారా? పార్టీగా ప్రభావం చూపాలని అనుకుంటున్నారా? అనేది సదరు అమెరికన్ పౌరుల్లో పుట్టుకొస్తున్న సవాలక్ష ప్రశ్నలు.. ఈ ప్రశ్నలన్నింటికి కాలమే సమాధానం చెప్పాల్సి ఉంది.

మస్క్‌కే మద్దతు ఈ క్రమంలో మస్క్ కొత్త పార్టీ ఏర్పాటు? అందుకు గల కారణాలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. అమెరికాలో ప్రస్తుతం అధికార, ప్రతిపక్ష రిపబ్లికన్, డెమోక్రాట్ పార్టీలు ప్రజల స్వేచ్ఛను హరించుతున్నాయని మస్క్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన కీలక 'బిగ్ బ్యూటిఫుల్ బిల్' చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లు ఆమోదం పొందిన వెంటనే, మస్క్ అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం జులై 4న తన కొత్త పార్టీని ప్రకటించారు. ముందుగా కొత్త పార్టీ స్థాపన విషయంలో నెటిజన్ల అభిప్రాయాల్ని సేకరించారు. కొత్త పార్టీకి మద్దతుగా 1.2మిలియన్ల మంది నెటిజన్లు స్పందించారు. దాదాపు 80 శాతం మంది మస్క్‌కు మద్దతు తెలిపారు. ఈ ఫలితాల ఆధారంగా, ప్రజల అభిప్రాయాన్ని గౌరవిస్తూ ఆయన కొత్త పార్టీని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.

**త్వరలోనే పార్టీ లోగో ప్రకటన**

పార్టీ పేరు ది అమెరికా పార్టీగా నామకరణం చేసినా.. పార్టీ గుర్తును రెండు తలల పాము మీమ్‌ను షేర్ చేస్తూ తన పార్టీ ప్రస్తుత రాజకీయ వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా నిలబడుతుందనే సంకేతాలిచ్చారు. ఇది అధికారిక పార్టీ లోగోగా ప్రకటించలేదు కానీ.. ప్రారంభ దశలో పార్టీ భావజాలానికి ప్రతీకగా ఈ చిహ్నాన్ని ఉపయోగిస్తున్నారు. భవిష్యత్తులో పార్టీకి ప్రత్యేక లోగో, జెండా, రంగులు ప్రకటించే అవకాశం ఉంది.

**వచ్చే ఏడాది ఎన్నికల్లో మస్క్ పోటీ**

ఇక వచ్చే ఏడాది అమెరికాలో జరగనున్న మధ్యంతర ఎన్నికల్లో 2-3 సెనేట్ స్థానాలు, 8-10 ప్రతినిధుల సభ స్థానాల్లో ఎలాన్ మస్క్ పోటీ చేయనున్నారంటూ పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడం, ప్రభుత్వ ఖర్చులను తగ్గించడం. తన పార్టీ ద్వారా ప్రజల గొంతుకను వినిపించడమే తన పార్టీ ఉద్దేశమనే నినాదాలతో ప్రజల్లోకి వెళ్లనుంది.

**ఎన్నికల్లో మస్క్ లేజర్ ఫోకస్ వ్యూహం**

అమెరికాలో ప్రతినిధుల సభ సభ్యుల పదవీ కాలం కేవలం 2 సంవత్సరాలు. పదవీ కాలం పూర్తయిన వెంటనే ప్రతినిధుల సభ లోని 435 స్థానాలకు, సెనేట్ లోని 34 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. తన పార్టీ సైతం ఈ ఎన్నికల బరిలో దిగేలా ఎలాన్ మస్క్ లేజర్ ఫోకస్ వ్యూహాన్ని అమలు చేయనున్నారు. ఈ స్ట్రాటజీ ప్రకారం దేశంలోని అన్నీ స్థానాల్లో పోటీ చేయకుండా.. కేవలం గెలిచే స్థానాల్లో పోటీకి దిగడం, గెలుపు సమీకరణాల్ని మార్చే ప్రయత్నం చేయడం వంటి అంశాలు దీని కిందకే వస్తాయి.

**మస్క్ ముందున్న సవాళ్లు**

కాగా,మస్క్ సంపద, ప్రభావం ఉన్నప్పటికీ, మూడో పార్టీగా ఎదగడం సవాలుతో కూడుకున్నదే. గతేడాది అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ తరుపున మస్క్ ప్రచారం చేశారు. ఆ సమయంలో నేను అమెరికా అధ్యక్షుడిని కాలేను. ఎందుకంటే? నేను సౌతాఫ్రికాలో జన్మించాను. మా తాత అమెరిన్. నేను ఆఫ్రికన్. కాబట్టి నేను అమెరికాకు అధ్యక్షుడిని కాలేను. రాకెట్లను, కార్లను నిర్మించడమే తన లక్ష్యమని చెప్పుకున్న మస్క్ ఇప్పుడు అకస్మాత్తుగా పార్టీ ప్రకటించడం.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలని ఉందని పరోక్ష సంకేతాలివ్వడంపై అమెరికన్లు పెదవి విరుస్తున్నారు. మస్క్‌కు ఎలక్షన్ ఎర్రి ఉందంటూ మండిపడుతున్నారు.

# రాష్ట్రంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం



ఈ కబురు,కొత్తగూడెం, హైదరాబాద్ : రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదలకు 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కేటాయించామని, బఫర్ కింద మరో 1,500 ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. భద్రాద్రి జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం కొత్తగూడెం క్లబ్‌లో నియోజకవర్గానికి చెందిన 2,500 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. పేదరిక నిర్మూలనే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్లను ఎన్నికల్లో ప్రచారానికి మాత్రమే వాడుకుని ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కాగా, రాష్ట్రంలోని ఉట్నూరు, భద్రాచలం, మన్ననూర్, ఏటూరునాగారం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ)ల పరిధిలోని 21 నియోజకవర్గాల్లో 13,266 చెంచు కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించామని మంత్రి పొంగులేటి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం తొలి విడతలో భాగంగా అచ్చంపేట నియోజకవర్గంలోని మన్ననూర్‌లో ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి చెంచులకు ఇళ్ల మంజూరు పత్రాలను అందించ నున్నట్టు ఆయన పేర్కొన్నారు.

# ఎరుకల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి.. ఎమ్మెల్సీ కవిత



ఈ కబురు: రాష్ట్రంలో ఎరుకల సామజికవర్గానికి కేసీఆర్ ఎంపవర్‌మెంట్ స్కీమ్‌ను ప్రవేశపెట్టారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ పథకాన్ని తుంగలో తొక్కారని, శాసభసభలో ఇదే విషయమై ప్రశ్నిస్తే చీమ కుట్టినట్లుగా కూడా లేదని తెలంగాణ జాగృతి వ్యవస్థపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట కవిత అన్నారు. ఇవాళ ట్యాంక్‌బండ్ వద్ద ఏకలవ్యుడి జయంతి ఉత్సవాల్లో ఆమె పాల్గొని ఏకలవ్యుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కేసీఆర్ మొదలు పెట్టిన ఏకలవ్యుడి భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేసీఆర్ ఎరుకల సామజికవర్గానికి ఎంపవర్మెంట్ స్కీమ్ తీసుకొచ్చాని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ పథకాన్ని ఎత్తేశారని ఫైర్ అయ్యారు. 50 వేల ఎరుకల కుటుంబాలకు రూ.60 కోట్ల మేర లబ్ధి చేకూర్చే పథకాన్ని మరింత మెరుగుపరిచి ప్రభుత్వం యథాతథంగా అమలు చేయాలని తెలిపారు. ఎరుకల సామాజికవర్గ రాజకీయ అభివృద్ధి కోసం కూడా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రూ.500 కోట్లతో తక్షణమే ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. బహుజనులు ఎలా అణిచివేతకు గురయ్యారో చెప్పడానికి ఏకలవ్యుడి జీవితమే ఓ ఉదాహరణ అని అన్నారు. చరిత్రలో నిలబడిపోయే త్యాగం చేసిన ఏకలవ్యుడు అందరికీ స్పూర్తి ప్రధాత అని.. సమాజానికి మంచి మార్గం చూపించే ప్రయత్నం చేసి ఆరాధ్య దైవం అయ్యాడని కొనియాడారు. బహుజనలకు రాజకీయ, విద్య, ఉపాధి రంగాల్లో సమాన అవకాశాలు దక్కాలన్న ఉద్యమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని.. రాబోయే రోజుల్లో ఏకలవ్యుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయించుకునే ప్రయత్నం చేద్దామని కవిత అన్నారు.

# వందేభారత్‌కు తృటిలో తప్పిన ప్రమాదం..



విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వెళ్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు తృటిలో ప్రమాదం తప్పింది. మహబూబాబాద్ సమీపంలో రైల్వే ట్రాక్ పైకి ఎద్దు దూసుకెళ్లింది.మహబూబాబాద్, ఈ కబురు: విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వెళ్లే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు తృటిలో ప్రమాదం తప్పింది. మహబూబాబాద్ జిల్లా తాళ్లపూసపల్లి రైల్వేస్టేషన్ సమీప అప్ లైన్‌లో 428/11 వద్ద రైల్వే ట్రాక్‌పైకి వచ్చిన ఎద్దును వేగంగా వస్తున్న వందేభారత్ రైలు ఢీకొట్టింది. దీంతో కొన్ని నిమిషాలపాటు ట్రాక్‌పై ఎక్స్‌ప్రెస్ రైలు నిలిచిపోయింది. ఈ ఘటనపై సమీపంలోని రైల్వే స్టేషన్ అధికారులకు వందేభారత్ సిబ్బంది సమాచారం అందించారు. దీంతో అధికారులతోపాటు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం ట్రాక్‌పై ఉన్న ఎద్దును తొలగించారు.అయితే ఈ ఘటనలో రైలు ఇంజన్ ముందు భాగం విరిగిపోయింది. ఆ తర్వాత రైలు సికింద్రాబాద్‌కు బయలుదేరింది. రైల్వే ట్రాక్‌పై వందేభారత్ నిలిచిపోవడంతో.. ఆ ట్రాక్‌పై వెళ్లే రైళ్లను కొద్దిసేపు నిలిపివేశారు. ఈ సమయంలో వందేభారత్‌లోని ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. మరోవైపు ఈ ఎద్దు యజమాని కోసం రైల్వే అధికారులు గాలిస్తున్నారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఇప్పటికే చర్యలు తీసుకున్నట్లు స్టేషన్ అధికారులు చెప్పారు.

మరోవైపు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా చీరాల ఫైర్ అఫీస్ గేటు వద్ద మరో వందే భారత్ రైలు నిలిచిపోయింది. ఆదివారం నాడు ఓ కుక్కని వందే భారత్ రైలు ఢీకొట్టింది. అనంతరం ఎయిర్ బ్రేక్ పట్టేసింది. దీంతో రైలు అక్కడికక్కడే నిలిచిపోయింది. విజయవాడ నుంచి చెన్నై వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. దీంతో రైల్వే సిబ్బంది రంగంలోకి దిగి.. మరమ్మతులు చేపట్టారు. రైలు నిలిచిపోవడంతో అందులోని ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## సీఎం రేవంత్‌కు భాజపా లేఖ.. మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్



ఈ కబురుహైదరాబాద్: తెలంగాణ భాజపా అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాయడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. మోదీ సర్కార్ ఫెయిల్యూర్స్ సంగతేంటని ప్రశ్నించారు. "11ఏళ్ల క్రితం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన భాజపా దేశ ప్రజలను అడుగడుగునా వంచించింది. గత 3 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రధాని విస్మరించి ప్రజల ఆశలపై నీళ్లు చల్లారు. వాగ్ధానాలతో ఊదరగొట్టడం, విద్వేషాన్ని రెచ్చగొట్టడం, అబద్ధాలను ఆవిష్కరించడం తప్ప మీరు చేసిందేమీ లేదు. రైతులు, యువకులు, మహిళలు, పేదలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ.. ఇలా అన్ని వర్గాలను వంచించిన చరిత్ర మీది. మీ వైఫల్యాలు రాస్తే రామాయణమంత.. వింటే భారతమంత. అలాంటి మీరు మా ముఖ్యమంత్రికి లేఖలు రాయడం విడ్డూరంగా ఉంది. గురువింద గింజ సామెతను గుర్తు చేసే విధంగా ఉన్న మీ లేఖ నవ్వు తెప్పిస్తోంది. తెలంగాణకు 11 ఏళ్లలో ఏం చేశారు? తెలంగాణకు కేంద్రం ఒక్క రూపాయి ఇవ్వనప్పుడు మీరు కానీ, ఈ రాష్ట్రంలో ఉన్న 8 మంది భాజపా ఎంపీలు, ఇద్దరు కేంద్రమంత్రులు ఏం చేశారు? కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని 10లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని పదేళ్ల క్రితం ఇచ్చిన హామీ ఏమైంది? పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకి జాతీయ హోదా ఇవ్వకుండా మీనమేషాలు లెక్కిస్తోంది మీరు కాదా? పోలవరం ముంపుతో సంబంధం లేని 5 పంచాయతీలను ఏపీలో విలీనం చేసి భద్రాద్రి రామయ్య భూములును ఏపీకి అప్పనంగా అప్పగించింది మీరు కాదా?" అని పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు.

# రూ.23 లక్షలు చెల్లిస్తే.. యూఏఈ కొత్త రకం 'గోల్డెన్ వీసా'..!



ఈ కబురు:యూఏఈ అందించే 'గోల్డెన్ వీసా'లకు ఎంతో ఆదరణ ఉంటుంది. ఈ క్రమంలోనే కొత్త రకం గోల్డెన్ వీసాలనూ అందించేందుకు సిద్ధమైంది. స్థిరాస్థి కొనుగోలు, వ్యాపారంలో పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టడం వంటి ప్రస్తుత పద్ధతులకు భిన్నంగా.. నామినేషన్ ఆధారిత గోల్డెన్ వీసాలు జారీ చేయనుంది. ప్రయోగాత్మకంగా తొలుత భారత్, బంగ్లాదేశ్ వాసులకు వీటిని ఇచ్చే ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకోసం భారత్‌లో రయాద్ గ్రూప్ అనే కన్సల్టెన్సీని ఎంపిక చేసింది. ఇప్పటివరకు భారత్ నుంచి దుబాయ్ గోల్డెన్ వీసా పొందే మార్గాల్లో.. స్థిరాస్తిలో కనీసం 20 లక్షల ఏఈడీ (రూ.4.66కోట్లు)లు లేదా వ్యాపారంలో పెద్దమొత్తంలో పెట్టుబడులు పెట్టడం ఒకటి. కొత్తగా ప్రవేశపెట్టిన నామినేషన్ ఆధారిత వీసా విధానం కింద.. లక్ష ఏఈడీ (దాదాపు రూ.23.30 లక్షలు)ల ఫీజు చెల్లించడం ద్వారా జీవితకాలం చెల్లుబాటయ్యే గోల్డెన్ వీసాను పొందొచ్చని సంబంధిత వర్గాలు ఓ వార్తాసంస్థకు తెలిపాయి. మూడు నెలల్లో 5వేల మందికిపైగా భారతీయులు ఈ రకం వీసా కోసం దరఖాస్తు చేసుకుంటారని అంచనా వేశాయి.భారతీయులు యూఏఈ గోల్డెన్ వీసా పొందేందుకు ఇదొక సువర్ణావకాశమని రయాద్ గ్రూప్ ఎండీ రయాద్ కమల్ అయూబ్ తెలిపారు. "ఈ వీసా కోసం దరఖాస్తు చేసుకున్నవారి నేపథ్యాన్ని మొదట తనిఖీ చేస్తాం. యాంటీమనీలాండరింగ్, క్రిమినల్ రికార్డులు, సోషల్ మీడియా తనిఖీలు వంటివి ఇందులో ఉంటాయి. ఆర్థికం, వాణిజ్యం, సైన్స్, స్టార్టప్, ఉద్యోగ సేవలు వంటి మార్గాల్లో యూఏఈ మార్కెట్‌కు వారు ఎలా ప్రయోజనం చేకూర్చగలరో కూడా పరిశీలిస్తాం. అనంతరం తుది నిర్ణయం కోసం సంబంధిత దరఖాస్తును ప్రభుత్వానికి పంపుతాం" అని వెల్లడించారు. దరఖాస్తుదారులు దుబాయ్‌ను సందర్శించాల్సిన అవసరం లేకుండా.. వారి స్వదేశం నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. "సంస్థ రిజిస్టర్డ్ కార్యాలయాలు, ఆన్‌లైన్ పోర్టల్, వన్‌వాస్కో కేంద్రాలు (వీసా సేవల కంపెనీ), ప్రత్యేక కాల్ సెంటర్ ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చు. ఈ రకం గోల్డెన్ వీసా పొందిన వ్యక్తులు.. తమ కుటుంబ సభ్యులనూ దుబాయ్‌కు తీసుకురావొచ్చు. సహాయకులు, డ్రైవర్లనూ నియమించుకోవచ్చు. స్థానికంగా ఏదైనా వ్యాపారం, ఉద్యోగం చేసుకోవచ్చు. నామినేషన్ ఆధారిత వీసా జీవితకాలం చెల్లుబాటు అవుతుంది" అని వివరించారు. ఈ పైలట్ ప్రాజెక్టును త్వరలో చైనా, ఇతర దేశాలకు విస్తరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# క్యుపోలాలో శుభాంశు.. ఫొటోలు వైరల్!



ఈ కబురు: అంతర్జాతీయ స్పేస్ స్టేషన్ (ఐఎస్ఎస్)లోని ప్రఖ్యాత క్యుపోలాలో భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లా అడుగు పెట్టారు. అంతరిక్షం నుంచి భూమి కనిపించే ఈ క్యుపోలాలో శుభాంశు ఉన్న ఫొటోలను ఐఎస్ఎస్ విడుదల చేసింది. ఈ ఫొటోల్లో శుభాంశు ఆరోగ్యంగా, నవ్వుతూ, సంతోషంగా కనిపించారు. శుభాంశుతోపాటు యాక్సియం మిషన్‌లో ఉన్న సభ్యులు ఐఎస్ఎస్‌లో 9 ఉపయోగకరమైన రోజులను గడిపారని యాక్సియం స్పేస్ సంస్థ తెలిపింది.



# బ్యాంకులకు ఆర్‌బీఐ కీలక సూచనలు

ఆన్‌లైన్ ఆర్థిక మోసాలకు చెక్ పెట్టే దిశగా టెలికం శాఖ (డాట్)రూపొందించిన ఫైనాన్షియల్ ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్ (ఎఫ్ఆర్ఐ) ప్లాట్‌ఫాంను ఉపయోగించుకోవాలని బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు రిజర్వ్ బ్యాంక్ సూచించింది. మధ్యస్థ, అధిక, అత్యధిక ఆర్థిక మోసాలతో ముడిపడి ఉన్న మొబైల్ నంబర్లను ఇది రియల్ టైమ్‌లో వర్గీకరిస్తుందని పేర్కొంది.

ఆర్‌బీఐ ఆదేశాలను స్వాగతిస్తున్నట్లు డాట్ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం చెల్లింపులకు యూపీఐ విధానాన్ని విరివిగా ఉపయోగిస్తున్న నేపథ్యంలో సైబర్ మోసాల బారిన పడకుండా కోట్ల మందిని ఈ సాంకేతికత కాపాడగలదని వివరించింది.

డాట్‌లో భాగమైన డిజిటల్ ఇంటెలిజెన్స్ యూనిట్ (డీఐయూ) ఈ ఏడాది మే నెలలో ప్రవేశపెట్టిన ఎఫ్ఆర్ఐని ఇప్పటికే ఐసీఐసీఐ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఫోన్‌పే, పేటీఎ మొదలైన దిగ్గజ సంస్థలు ఉపయోగిస్తున్నాయి.

ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్, నేషనల్ సైబర్‌క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్, డాట్‌కు చెందిన చక్షు ప్లాట్‌ఫాంలతో పాటు బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి వచ్చే డేటా ఆధారంగా ఎఫ్ఆర్ఐ పని చేస్తుంది.

బ్యాంకుల మెరుగైన పనితీరుతో పరపతి మెరుగు

గడిచిన ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్‌లు మెరుగైన పనితీరు నమోదు చేయడం వాటి పరపతి ప్రొఫైల్‌కు, భవిష్యత్ వృద్ధికి అనుకూలమని ఫిచ్ రేటింగ్స్ తెలిపింది. నాలుగేళ్లలో తక్కువ రుణ వృద్ధి నమోదు అయినప్పటికీ.. మెరుగైన ఆస్తుల నాణ్యత, పటిష్టమైన నగదు నిల్వలు, స్థిరమైన లాభాలను చూపించినట్టు




పేర్కొంది.

"ఇక ముందూ స్థిరమైన పనితీరు కొనసాగుతుందని అంచనా వేస్తున్నాం. ఆర్థిక మూలాలు పటిష్టంగా ఉండడం, మిగులు నిల్వలతో నష్టాలను సర్దుబాటు చేసుకోగల సామర్థ్యం ఉండడం, గత సైకిల్‌తో పోల్చితే ఆర్థిక షాక్‌లను తట్టుకుని నిలబడే సామర్థ్యం.. ఇవన్నీ రేటెడ్ బ్యాంకుల స్టాండలోన్ రుణ పరపతికి సానుకూలం"అని ఫిచ్ రేటింగ్స్ వివరించింది.

2025-26లో రుణ పరపతి పరంగా బ్యాంక్‌లు స్థిరమైన పనితీరు చూపిస్తాయని పేర్కొంది. 2024-25లో ప్రభుత్వ బ్యాంకులు రికార్డు స్థాయిలో రూ.1.78 లక్షల కోట్ల లాభాన్ని నమోదు చేయడం గమనార్హం. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో లాభం రూ.1.41 లక్షల కోట్లతో పోల్చి చూస్తే 26 శాతం ఎక్కువ.

# సిమెంట్ కంపెనీలకు సీసీఐ ఆదేశాలు



**ఆర్థిక ఫలితాల డాక్యుమెంట్ల పరిశీలన**
**పోటీ నిబంధనల ఉల్లంఘన నేపథ్యం**
**జాబితాలో ఇండియా సిమెంట్స్**
**దాల్మియా భారత్ సిమెంట్స్,**
**శ్రీ దిగ్‌విజయ్**

**న్యూఢిల్లీ:** పోటీ నిబంధనల ఉల్లంఘన దర్యాప్తులో భాగంగా ఆర్థిక ఫలితాల వివరాలను దాఖలు చేయమంటూ సిమెంట్ రంగ దిగ్గజాలు అల్ట్రాటెక్, దాల్మియా భారత్, శ్రీ దిగ్‌విజయ్‌ను కాంపిటీషన్ కమిషన్(సీసీఐ) ఆదేశించింది. ఆడిటెడ్ ఆర్థిక ఫలితాలతోపాటు.. బ్యాలన్స్ షీట్, లాభనష్టాల ఖాతా వివరాలను 8 వారాలలోగా అందించాలని పేర్కొంది. పోటీ నిబంధనలు ఉల్లంఘించినట్లు డైరెక్టర్ జనరల్ గుర్తించిన నేపథ్యంలో మూడు సెమెంట్ రంగ కంపెనీలను సీసీఐ తాజాగా ఆదేశించింది. అయితే అనుబంధ సంస్థగా వ్యవహరిస్తున్న ఇండియా సిమెంట్స్‌కు చెందిన ఐదేళ్ల వివరాల కోసం అల్ట్రాటెక్‌కు సీసీఐ ఆదేశాలు జారీ చేసింది. 2015-19 ఆర్థిక సంవత్సరాల ఖాతాల వివరాలను వెల్లడించవలసి ఉంటుందని పేర్కొంది. ఈ బాటలో దాల్మియా భారత్ సిమెంట్స్, శ్రీ దిగ్విజయ్ సిమెంట్స్‌ను 2011 నుంచి 2019వరకూ తొమ్మిదేళ్ల కాలానికి ఆర్థిక వివరాలను దాఖలు చేయవలసిందిగా ఆదేశించింది. అంతేకాకుండా ఐదేళ్ల కాలానికి ఆదాయపన్ను రికార్డులు, ఆర్థిక వివరాలను సమూలంగా తెలియజేయవలసిందిగా ఆయా కంపెనీల ఎగ్జిక్యూటివ్‌లను సైతం ఆదేశించింది. దర్యాప్తు నివేదికపై లాంచనప్రాయ సమాధానాలను సైతం సమర్పించమంటూ ఆదేశించింది. కాగా.. ఈ అంశాలపై అల్ట్రాటెక్, దాల్మియా భారత్ స్పందించలేదని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. తమ టెండర్లలో జట్టుకడుతున్నట్లు సిమెంట్ రంగ కంపెనీలపై ఇంధన రంగ పీఎస్‌యూ ఓఎన్‌జీసీ ఫిర్యాదు చేయడంతో సీసీఐ తాజా ఆదేశాలకు తెరతీసింది. ఈ నేపథ్యంలో 2020 నవంబర్ 18న సీసీఐ ఫిర్యాదుపై దర్యాప్తు చేపట్టవలసిందిగా డైరెక్టర్ జనరల్ (డీజీ)ను ఆదేశించింది. 2025 ఫిబ్రవరి 18న డీజీ దర్యాప్తు నివేదికను సీసీఐకు అందించింది. తదుపరి 2025 మే 26న ఓఎన్‌జీసీకి సిమెంట్ అమ్మకాల ద్వారా అందుకున్న ఆదాయ వివరాలను దాఖలు చేయవలసిందిగా ఈ మూడు సిమెంట్ తయారీ కంపెనీలకు సూచించింది. 2024 డిసెంబర్‌లో ఇండియా సిమెంట్స్ ప్రమోటర్ల నుంచి 32.72 శాతం వాటాను అల్ట్రాటెక్ సిమెంట్స్ కొనుగోలు చేసిన విషయం విదితమే. మార్కెట్ నుంచి మరో 22.77 శాతం వాటా సైతం సొంతం చేసుకుంది. వెరసి ఇండియా సిమెంట్స్‌కు ప్రమోటర్‌గా అల్ట్రాటెక్ అవతరించింది.



# జియో కొత్త ప్లాన్‌లు.. తక్కువ ఖర్చుతో ఏడాది వ్యాలిడిటీ

కేవలం కాలింగ్, ఎస్ఎంఎస్‌లతో చౌకగా రీఛార్జ్ ప్లాన్లను అందించాలని ట్రాయ్ కొద్ది రోజుల క్రితం అన్ని టెలికాం కంపెనీలను ఆదేశించింది. ఈ నేపథ్యంలో జియో కేవలం కాలింగ్, ఎస్ఎంఎస్ ప్రయోనాలతో రెండు చౌక రీఛార్జ్ ప్లాన్లను ప్రవేశపెట్టింది. తన అధికారిక వెబ్‌సైట్లో రెండు కొత్త వాయిస్ ఓన్లీ ప్లాన్లను జాబితా చేసింది. వీటిలో వినియోగదారులు 365 రోజుల వరకు సుదీర్ఘ వాలిడిటీని పొందుతారు. డేటా అవసరం లేని యూజర్లకు ఈ ప్లాన్ ప్రయోజనం చేకూరుస్తుంది. కేవలం కాలింగ్, ఎస్ఎంఎస్ మాత్రమే వాడే యూజర్లకు, డేటా అవసరం లేని వారికి ఈ జియో ప్లాన్‌లు ప్రత్యేకం. వీటిలో ఒక దాని ధర రూ .458 కాగా మరొకటి రూ .1958. ఇవి వరసగా 84 రోజులు, 365 రోజుల వాలిడిటీతో వస్తాయి. ఇంకా ఈ రెండు జియో ప్లాన్లలో వినియోగదారులు చాలా ప్రయోజనాలను పొందుతారు. ఈ ప్లాన్స్ గురించి పూర్తి వివరాలు ఇక్కడ తెలుసుకుందాం.

**84 రోజుల ప్లాన్**

జియో కొత్త రూ.458 ప్లాన్ వాలిడిటీ 84 రోజులు. ఈ ప్లాన్లో వినియోగదారులకు అపరిమిత కాలింగ్, 1000 ఉచిత ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. దీంతోపాటు జియో సినిమా, జియో టీవీ వంటి యాప్స్‌కు కూడా ఉచిత యాక్సెస్ లభిస్తుంది. ముఖ్యంగా కాలింగ్, ఎస్ఎంఎస్ మాత్రమే వాడే యూజర్ల కోసం జియో ఈ ప్లాన్‌ను తీసుకొచ్చింది. ఈ ప్లాన్లో దేశం అంతటా ఏ నెట్వర్క్‌లోనైనా అపరిమిత కాల్స్, ఉచిత నేషనల్ రోమింగ్ సదుపాయం లభిస్తుంది.

**365 రోజుల ప్లాన్**

జియో కొత్త రూ .1958 ప్రీపెయిడ్ ప్లాన్ 365 రోజుల వాలిడిటీతో వస్తుంది. ఈ ప్లాన్లో వినియోగదారులు దేశం అంతటా ఏ నెట్‌వర్క్‌కు అయినా అపరిమిత కాలింగ్ ప్రయోజనాన్ని పొందుతారు. వీటితో పాటు 3600 ఉచిత ఎస్ఎంఎస్‌లు, ఉచిత నేషనల్ రోమింగ్ ప్రయోజనాలు కూడా ఇందులో ఉన్నాయి. ఈ ప్లాన్ జియో సినిమా, జియో టీవీ వంటి యాప్‌లకు ఉచిత యాక్సెస్‌ను అందిస్తుంది.






# టూ వీలర్స్ పెరుగుతాయ్..

## ప్యాసింజర్ వాహనాలు తగ్గుతాయ్!









**న్యూఢిల్లీ:** దేశీయ ప్యాసింజర్ వాహన హోల్‌సేల్ (టోకు) అమ్మకాల వృద్ధి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో 1-4 శాతంగా ఉండొచ్చని ఇక్రా రేటింగ్ సంస్థ అంచనా వేసింది. అధిక ఇన్వెంటరీ, ఎలక్ట్రిక్ వాహనాల్లో వాడే 'రేర్ ఎర్త్ మాగ్నెట్' వంటి కీలక ఉపకరణాల కొరత విక్రయాలపై ప్రభావాన్ని చూపొచ్చని పేర్కొంది.

అంతకు ముందు.. ఇదే ఎఫ్‌వై 26లో అమ్మకాల వృద్ధి 4-7% ఉండొచ్చని అంచనా వేసింది. అయితే ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫ్యాక్చర్లు (ఓ ఈ ఎం) నుంచి స్థిరమైన మోడళ్ల ఆవిష్కరణలు పరిశ్రమ అమ్మకాలకు పాక్షిక మద్దతునిస్తాయని వివరించింది.

**మే అమ్మకాలు డిమాండ్ క్షీణతకు సంకేతాలు**

భారత్ - పాకిస్థాన్ యుద్ధంతో ఉత్తర భారతంలో నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రికత్తలు కస్టమర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ఫలితంగా ఈ ఏడాది మే నెలలో 3,02,214 ప్యాసింజర్ వాహనాలు అమ్ముడయ్యాయి. ఇదే ఏడాది ఏప్రిల్ అమ్ముడైన 3,49,939 యూనిట్లతో పోలిస్తే ఇవి 13.6% తక్కువ. ఈ అమ్మకాలు డిమాండ్ క్షీణతకు సంకేతాలని ఇక్రా తెలిపింది.

**టూ వీలర్స్‌కు 'గ్రామీణం' దన్ను**

ఇదే ఎఫ్‌వై 26లో ద్విచక్రవాహన అమ్మకాల వృద్ధి 6-9 శాతంగా ఉండొచ్చని తెలిపింది. స్థిరమైన గ్రామీణ ఆదాయాలు, సాధారణ వర్షపాత నమోదు, పట్టణ మార్కెట్ పెరగడం తదితర అంశాలు టూ వీలర్స్‌కు డిమాండ్‌ను పెంచుతాయి. గ్రామీణ డిమాండ్, మెరుగైన సాగుతో ద్విచక్రవాహన రిటైల్ అమ్మకాలు వార్షిక ప్రాతిపదిన 7% వృద్ధి సాధించాయి.

# నాసిరకం హెల్మెట్ల తయారీ నియంత్రించాలి

**రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం**



**దిల్లీ:** ద్విచక్ర వాహనదార్ల భద్రతకు ముప్పుతెస్తున్న నాసిరకం హెల్మెట్లను తయారు చేసే, విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. బీఐఎస్ (భారత ప్రమాణాల మండలి) గుర్తింపు ఉన్న హెల్మెట్లనే వాడాలని, వాహనదార్లకు వినియోగదారు వ్యవహారాల విభాగం, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) సూచించాయి. బీఐఎస్ ధ్రువీకరణ లేని హెల్మెట్ల తయారీ, విక్రయంపై కఠిన చర్యలు తీసుకోవాలని వినియోగదారు వ్యవహారాల విభాగం స్పష్టం చేసింది. 'భారత రహదారులపై సుమారు 21 కోట్ల ద్విచక్ర వాహనాలు పరుగులు తీస్తున్నాయి. మోటారు వాహనాల చట్టం 1988 ప్రకారం వీరంతా హెల్మెట్ ధరించడం తప్పనిసరి' అని వెల్లడించింది. 2025 జూన్ వరకు చూస్తే, దేశవ్యాప్తంగా బీఐఎస్ లైసెన్సులున్న హెల్మెట్ తయారీ సంస్థలు 176 ఉన్నాయి. 'రోడ్ల పక్కన విక్రయిస్తున్న చాలా హెల్మెట్లకు బీఐఎస్ ధ్రువీకరణ లేదని గుర్తించాం. ఇలాంటివి వాడటం వల్ల, రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వాహనదారు ప్రాణానికి ముప్పు వాటిల్లే అవకాశం ఎక్కువగా ఉంటుంద'ని అధికారిక ప్రకటన వివరించింది. తయారీదార్లు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూసేందుకు, ఆయా ప్లాంట్ల పర్యవేక్షణకు చర్యలు చేపడుతున్నామని తెలిపింది. గతేడాది 500కి పైగా హెల్మెట్ల శ్యాంపిళ్లను పరీక్షించడంతో పాటు, 30కి పైగా తనిఖీలను నిర్వహించారు. దిల్లీలోనే లైసెన్సు రద్దు అయిన /గడువు తీరిన 9 తయారీ సంస్థల నుంచి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 2,500కి పైగా హెల్మెట్లను అధికారులు జప్తు చేశారు.

# బజాజ్ కొత్త బైక్‌లు.. నాలుగు రైడింగ్ మోడ్‌లతో..



బజాజ్ ఆటో డామినార్ 400, డామినార్ 250 అప్‌డేటెడ్ వెర్షన్ బైకులను లాంచ్ చేసింది. రెండింటిలో డామినార్ 250 ప్రారంభ ధర రూ .1.92 లక్షలు (ఎక్స్‌షోరూమ్), డామినార్ 400 ప్రారంభ ధర రూ .2.39 లక్షలు (ఎక్స్‌షోరూమ్). వీటికి సంబంధించిన వివరాలను బజాజ్ ఆటో ఇటీవల టీజ్ చేసింది. అప్‌డేట్‌లలో భాగంగా ఫీచర్లలో బజాబ్ సంస్థ మార్పులు చేసింది. మరిన్ని టూరింగ్ పరికరాలను జోడించింది. డిజైన్‌లో పెద్దగా మార్పులేమీ లేకుండా రైడర్ సౌకర్యం కోసం కొన్ని స్వల్ప సర్దుబాట్లు మాత్రం చేసింది.

**కొత్త ఫీచర్లు**

రెండు డామినార్ బైక్‌లూ ఇప్పుడు నాలుగు రైడింగ్ మోడ్‌లతో వస్తాయి. అవి రెయిన్, రోడ్, స్పోర్ట్, ఆఫ్ రోడ్. అవసరాన్ని బట్టి థ్రోటిల్ రెస్పాన్స్, ఏబీఎస్ ఇంటర్వెన్షన్ స్థాయిలను మార్చడం ద్వారా రైడర్‌కు ఈ మోడ్‌లు సహాయపడతాయి. ఇక డామినార్ 400 బైక్‌లో ప్రత్యేకంగా రైడ్‌బైవైర్ ఫీచర్ ఇచ్చారు. డామినార్ 250లో మాత్రం మెకానికల్ థ్రోటిల్ సెటప్, నాలుగు ఏబీఎస్ మోడ్స్ ఉన్నాయి.

మరో ముఖ్యమైన మార్పు ఏమిటంటే, పల్సర్ ఎన్ఎస్ 400 జెడ్‌లో లాంటి డిజిటల్ డిస్‌ప్లేను ఈ రెండు డామినార్ బైక్‌లలో ఇచ్చారు. ఇది కొత్త స్విచ్ గేర్ తో పనిచేసే కలర్ ఎల్‌సీడీ బాండెడ్ గ్లాస్ స్పీడోమీటర్. ఎక్కువ దూరం బైక్ నడిపే రైడర్లకు మరింత సౌలభ్యం కోసం హ్యాండిల్ బార్‌లను కూడా మార్చినట్లు బజాజ్ పేర్కొంది. రైడర్లు తమ జీపీఎస్ పరికరాలు లేదా స్మార్ట్‌ఫోన్‌లను కనెక్ట్ చేసుకునేందుకు జీపీఎస్ మౌంట్‌ను చేర్చింది.

ఇక మెకానిక్స్ పరంగా చూస్తే ఎటువంటి మార్పులు లేవు. డామినార్ 400 బైకులో 373 సీసీ లిక్విడ్ కూల్డ్ సింగిల్ సిలిండర్ ఇంజన్ ఉంది. ఇది 8,800 ఆర్‌పీఎం వద్ద 39 బీహెచ్‌నపీ పవర్, 6,500 ఆర్‌పీఎం వద్ద 35 ఎన్ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది 6స్పీడ్ గేర్ బాక్స్ తో వస్తుంది. అదే విధంగా డొమినార్ 250 విషయానికి వస్తే 248 సీసీ లిక్విడ్‌కూల్డ్ సింగిల్ సిలిండర్ ఇంజిన్ ఉంది. ఇది 8,500 ఆర్‌పీఎం వద్ద 26 బీహెచ్‌పీ పవర్, 6,500 ఆర్‌పీఎం వద్ద 23 ఎన్ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీని ఈ ఇంజన్ కూడా 6స్పీడ్ ట్రాన్స్‌మిషన్ తో జతై ఉంటుంది.

## 'నాకు, సుకుమార్‌కు ఒకే పోలిక.. అందుకే స్టార్ డైరెక్టర్ అయ్యాడు'





అమెరికాలో టాలీవుడ్ సినీతారలు సందడి చేశారు. యూఎస్‌లో జరుగుతున్న నాట్స్ 2025 కార్యక్రమానికి పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ ఈవెంట్‌కు టాలీవుడ్ డైరెక్టర్స్ సుకుమార్, రాఘవేంద్రరావు, అల్లు అర్జున్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్శకుడు రాఘవేంద్రరావు చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. డైరెక్టర్ సుకుమార్‌పై ఆయన ప్రశంసలు కురిపించారు. దర్శకుడు రాఘవేంద్రరావు మాట్లాడుతూ.. 'ఈ కార్యక్రమానికి రావడం చాలా సంతోషంగా ఉంది. ఇది నా 50 ఏళ్ల దర్శక ప్రస్థానం. నేను పరిచయం చేసిన బన్నీ, శ్రీలీల ఇక్కడ ఉన్నందుకు ఆనందంగా ఉంది. సుకుమార్‌కు నాకు కామన్‌గా ఒక పోలిక ఉంది. అదేంటంటే గడ్డం. అడవిరాముడు, అన్నమయ్య. నేను అడవి రాముడులో అడవిని నమ్ముకున్నా. నువ్వు పుష్ప సినిమాలో అడవిని నమ్ముకున్నావ్. స్టార్ డైరెక్టర్ అయ్యావ్. బన్నీని స్టార్‌హీరోను చేశావ్. శ్రీలీల సైతం దెబ్బలు పడతాయి అంటూ అందరిని అలరిస్తోందని' ఆయన అన్నారు.

# తెలుగువారంటే ఫైర్ అనుకున్నారా.. వైల్డ్ ఫైర్..: అల్లు అర్జున్



అమెరికా వేదికగా జరిగిన 'నాట్స్ 2025' కార్యక్రమంలో తెలుగు సినీ తారలు సందడి చేశారు. ప్రముఖ దర్శకుడు రాఘవేంద్రరావు, దర్శకుడు సుకుమార్, నటుడు అల్లు అర్జున్, నటి శ్రీలీల పాల్గొన్నారు. అమెరికాలో ఉంటున్న తెలుగు వారిని ఉద్దేశించి మాట్లాడారు. విదేశాల్లోనూ తెలుగు వారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటూ కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి 'పుష్ప' స్టైల్‌లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు అల్లు అర్జున్. 'తెలుగు వారంటే ఫైర్ అనుకున్నారా.. వైల్డ్ ఫైర్' అంటూ తనదైన స్టైల్‌లో డైలాగ్ చెప్పారు. "ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఎంతో సంతోషిస్తున్నా. ఎప్పుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా ఆశ్చర్యానికి గురి అవుతుంటా. ఇంతమంది తెలుగు వారిని చూస్తుంటే హైదరాబాద్, విశాఖపట్నంలో ఉన్నట్లు అనిపిస్తుంది. అమెరికాలో మనమంతా ఇలా కలవడం అదృష్టంగా భావిస్తున్నా. నన్ను ఇలాంటి అద్భుతమైన కార్యక్రమానికి ఆహ్వానించినందుకు నాట్స్‌కు ధన్యవాదాలు. నాట్స్ గురించి సరదాగా 'పుష్ప' స్టైల్‌లో చెప్పాలంటే 'నాట్స్ అంటే నేషనల్ అనుకుంటివా.. ఇంటర్నేషనల్'. మన తెలుగు కల్చర్‌ను ముందు తరాలకు తీసుకువెళ్తున్నందుకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. భారతీయులు ఎక్కడున్నా తగ్గేదేలే.. అందులోనూ తెలుగోళ్లు అస్సలు తగ్గేదేలే" అని అల్లు అర్జున్ అన్నారు.

దర్శకుడు రాఘవేంద్రరావు మాట్లాడుతూ.. "ఇది నా 50 ఏళ్ల దర్శక ప్రస్థానం. ఈ సందర్భంగా నేను పరిచయం చేసిన అల్లు అర్జున్, శ్రీలీల ఇక్కడ ఉన్నందుకు ఆనందంగా ఉంది. సుకుమార్‌కు నాకు మధ్య ఒక పోలిక ఉంది. అదే గడ్డం (నవ్వులు). నేను 'అడవి రాముడు'లో అడవిని నమ్ముకున్నా స్టార్ డైరెక్టర్ అయ్యా. నువ్వు (సుకుమార్‌ని ఉద్దేశించి) 'పుష్ప'లో అడవిని నమ్ముకున్నావు స్టార్ డైరెక్టర్ అయ్యావు. బన్నీని స్టార్ హీరోని చేశావు" అని అన్నారు. "అమెరికాలోని తెలుగువారందరికీ నేనెంతో రుణపడి ఉన్నా. ముఖ్యంగా రెండు విషయాల్లో కృతజ్ఞతలు చెప్పాలి. '1 నేనొక్కడినే' చిత్రాన్ని మీరందరూ ఇక్కడ ఆదరించడం వల్ల నాకు వేరే సినిమా అవకాశం వచ్చింది. అది నా కెరీర్‌కు ఎంతో ప్లస్ అయింది. మరో విషయం ఏమిటంటే.. తెలుగు చిత్రపరిశ్రమకు నవీన్‌ను నిర్మాతగా ఇచ్చినందుకు కృతజ్ఞతలు. మైత్రి మూవీస్ సంస్థ ఎన్నో సినిమాలు తెరకెక్కించి ఎంతో మందికి ఉపాధి కల్పించింది" అని సుకుమార్ తెలిపారు.

# పెంపుడు శునకానికి ఐదేళ్లు.. బర్త్‌డే సెలబ్రేట్ చేసిన బ్యూటీ





సింగర్, హీరోయిన్ ఆండ్రియా జెర్మియా తన పెంపుడు శునకం బర్త్‌డేను సెలబ్రేట్ చేసింది. ఎంతో అల్లారుముద్దుగా పెంచుకుంటున్న జాన్ స్నో నేడు (జూలై 6న) ఐదో సంవత్సరంలోకి అడుగుపెడుతోంది. దీంతో స్నో పుట్టినరోజును పెట్ క్లబ్‌లో జరిపింది. కుక్కను ముద్దుగా ముస్తాబు చేసి దానికి బదులుగా తనే కేక్ కట్ చేసింది. ఈ ఫోటోలను ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ బర్త్‌డే వేడుకలకు వచ్చిన అతిథులు కూడా శునకాలే కావడం విశేషం.

సినిమా

తడాఖా, చంద్రకళ (అరణ్మనై), అంతఃపురం (అరణ్మనై 3), డిటెక్టివ్, మాస్టర్, సైంధవ్, వడ చెన్నై, తుపాకి, యుగానికి ఒక్కడు వంటి పలు చిత్రాల్లో నటించింది. ప్రస్తుతం పిశాచి 2, నో ఎంట్రీ, మాస్క్, మానుషి సినిమాలు చేస్తోంది. తాప్సీ, అమీ జాక్సన్, రెజీనా కసాండ్రా వంటి పలువురు హీరోయిన్లకు డబ్బింగ్ కూడా చెప్పింది. గిలిగిలిగా (దేశముదురు), జరజర.. (రాఖీ), దీవాళీ దీపానీ (దడ), ఓయ్ ఓయ్ ఓయ్ (ఎవడు) వంటి పలు సాంగ్స్ ఆలపించింది.

# హీరోయిన్‌గా ఒకప్పటి బాలనటి.. సారా అర్జున్ గురించి ఆసక్తికర విషయాలు



బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ హీరోగా నటిస్తోన్న సరికొత్త చిత్రం 'ధురంధర్' . ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తోన్న ఈ సినిమాతో కథానాయికగా ఎంట్రీ ఇస్తున్నారు సారా అర్జున్ . బాలనటిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఆమె ఇప్పుడు హీరోయిన్‌గా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలోనే సారా అర్జున్‌కు సంబంధించిన పలు ఆసక్తికర విశేషాలు.

**చిన్నతనంలోనే కెమెరా ముందుకు..!**

బాలీవుడ్ నటుడు రాజ్ అర్జున్ కుమార్తె సారా అర్జున్ . ఏడాదిన్నర వయసులోనే కెమెరా ముందుకు వచ్చింది. రాజ్ అర్జున్ కుటుంబం ఓసారి షాపింగ్ మాల్‌కు వెళ్లగా.. సారాని చూసి ఓ వాణిజ్య ప్రకటనా సంస్థ ప్రతినిధులు ఫిదా అయ్యారు. పాపతో ఎలాగైనా యాడ్ చేయాలని భావించి రాజ్‌ను సంప్రదించారు. ఆయన అంగీకరించడంతో సారా మొదటిసారి యాడ్‌లో మెరిసింది. మొదటి యాడ్ క్లిక్ కావడంతో వరుస వాణిజ్య ప్రకటనల్లో నటించే అవకాశం దక్కింది. అలా సుమారు 50కు పైగా యాడ్స్‌లో కనిపించింది. మ్యాగీ, కల్యాణ్ జ్యువెలర్స్, క్లీనిక్ ప్లస్, మెక్ డొనాల్డ్స్.. వంటి ప్రముఖ సంస్థలు, ఉత్పత్తుల యాడ్స్‌లో నటించి బుల్లితెర ప్రేక్షకులకు చేరువైంది.

**తొలి సినిమా అవకాశం..!**

కోలీవుడ్ దర్శకుడు విజయ్ చిత్రీకరించిన ఓ వాణిజ్య ప్రకటనలో సారా నటించింది. అప్పుడు ఆమె వయసు రెండేళ్లు. పాప అమాయకత్వం విజయ్‌ను ఎంతగానో ఆకట్టుకుంది. కొన్నేళ్ల తర్వాత తాను తెరకెక్కించిన 'దైవ తిరుమగల్'లో ఆమెకు అవకాశం ఇచ్చాడు. అదే చిత్రం తెలుగులో 'నాన్న'గా విడుదలైంది. ఈ సినిమా అప్పుడు సారా వయసు ఆరేళ్లు. ఇందులో హీరో విక్రమ్ కుమార్తెగా తను కనిపించింది.

**కన్నీళ్లు పెట్టించిన సీన్..!** 'నాన్న' సినిమా మొత్తం ఒకెత్తు అయితే.. క్లైమాక్స్‌లో వచ్చే కోర్టు రూమ్ సీన్స్ మరోస్థాయిలో ఉంటాయి. ఆయా సన్నివేశాలు ప్రేక్షకులతో కన్నీరు పెట్టించాయి. ఇందులో సారా విక్రమ్ నటనకు సినీ ప్రియులు కనెక్ట్ అయ్యారు. విక్రమ్ నటనకు ఏమాత్రం తీసిపోకుండాఆమె అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. మతిస్థిమితం సరిగ్గా లేని తన తండ్రితో పాప సైగలు చేస్తూ మాట్లాడటం చూసి ప్రేక్షకులు భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సినిమా సక్సెస్ తర్వాత ఆమెకు తమిళం, హిందీ భాషల్లో వరుస అవకాశాలు వచ్చాయి. తెలుగులో తెరకెక్కిన 'దాగుడుమూత దండాకోర్'లో కీలక పాత్ర పోషించింది.

**మణిరత్నం సినిమాలో అవకాశం..!** ప్రముఖ దర్శకుడు మణిరత్నం రూపొందించిన 'పొన్నియిన్ సెల్వన్'లో సారా అర్జున్ నటించింది. ఇందులో ఆమె నందిని (ఐశ్వర్యా రాయ్) చిన్నప్పటి పాత్రలో కనిపించింది. సినిమా విడుదలయ్యాక ఆమె గురించి తెలుసుకునేందుకు సినీ ప్రియులు ఆసక్తి కనబరిచారు. కెరీర్ ఆరంభంలోనే 'పొన్నియిన్ సెల్వన్' వంటి భారీ ప్రాజెక్ట్‌లో నటించడం తనకెంతో ఆనందాన్ని ఇచ్చిందని సారా ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. **భారీ పారితోషికం..!** సారా అర్జున్ పారితోషికం గురించి గతంలో వార్తలు వచ్చాయి. 18 ఏళ్ల వయసులోనే రూ.10 కోట్ల రెమ్యునరేషన్ తీసుకున్న అత్యధిక పారితోషికం పొందిన బాలనటి అంటూ ప్రచారం జరిగింది. ఆయా కథనాలపై సారా అర్జున్ ఎప్పుడూ స్పందించలేదు.

**20 ఏళ్ల వయసు వ్యత్యాసం..!** ఇంతకాలం బాలనటి, సహాయనటిగా ప్రేక్షకులను అలరించిన సారా అర్జున్ 'ధురంధర్'తో హీరోయిన్‌గా వినోదం అందించేందుకు సిద్ధమైంది. రణ్‌వీర్ సింగ్ హీరోగా నటించిన ఈ సినిమా ఫస్ట్‌లుక్ ఆదివారం విడుదల అయింది. ఇందులో సారా.. కర్లీ హెయిర్, ట్రెండీ లుక్స్‌తో యువతను ఆకట్టుకునేలా కనిపించింది. వాస్తవిక సంఘటనలను ఆధారంగా చేసుకుని ఈ సినిమా రూపొందిస్తున్నట్లు దర్శకుడు ఆదిత్య ధర్ ఇప్పటికే ప్రకటించారు. 'ధురంధర్' ఫస్ట్ లుక్ వీడియో విడుదలయ్యాక రణ్‌వీర్ సారా వయసు గురించే సినీ ప్రియులు చర్చించుకుంటున్నారు. వీరిద్దరి మధ్య 20 ఏళ్ల వయసు వ్యత్యాసం ఉందని అనుకుంటున్నారు. 'ఉరి'తో ఆదిత్య ధర్ దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న విషయం తెలిసిందే.

# తప్పు చేసినా.. నా వెంటే ఉన్నారు.. సమంత ఎమోషనల్



స్టార్ హీరోయిన్ సమంత భావోద్వేగానికి గురయ్యారు. తెలుగు ప్రేక్షకులు తనపై చూపిస్తున్న ప్రేమను జీవితంలో మరవలేనని, తన జీవితంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా.. తప్పు చేసినా.. వారు మాత్రం ఎప్పుడూ తనవెంటే ఉన్నారంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. తాజాగా ఆమె అమెరికాలో జరిగిన తానా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమంత స్టేజ్‌పై స్పీచ్ ఇస్తూ మధ్యలో ఎమోషనల్ అయ్యారు.

'ఈ వేదికపైకి వచ్చి మాట్లాడడానికి నాకు 15 ఏళ్లు పట్టింది. ప్రతి ఏడాది ఇక్కడి తెలుగు వారి గురించి వింటూనే ఉంటాను. నా మొదటి చిత్రం ఏ మాయ చేసావె' నుంచి నన్ను మీరు ఆదరిస్తున్నారు. ఇన్నాళ్లకు మీకు ధన్యవాదాలు చెప్పకునే అవకాశం వచ్చింది. మొదటి నుంచి మీరు నాకు ప్రేమను మాత్రమే ఇస్తున్నారు. నా జీవితంలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నా..మీరు తోడుగా ఉన్నారు. ఇప్పుడు నా కెరీర్ పరంగా ముఖ్యమైన దశలో ఉన్నాను. ట్రాలాలా పేరుతో నిర్మాణ సంస్థను ప్రారంభించాను. నిర్మాతగా శుభం సినిమా తీస్తే.. నార్త్ అమెరికాకు చెందిన తెలుగు వాళ్లు ఎంతో ఆదరించారు.

నేను ఎక్కడికి వెళ్లినా.. ఏ పరిశ్రమలో పని చేసినా.. తెలుగు ప్రేక్షకులు నన్ను గర్వపడతారా లేదా? అనేదే ఆలోచిస్తాను. ఇన్నేళ్ల నా సినీ ప్రయాణంలో మద్దతుగా నిలిచినందుకు ధన్యవాదాలు. మీరు నాకొక ఐడెంటీటీ, కుటుంబాన్ని ఇచ్చారు. నా ఓబేబీ సినిమా ఇక్కడ ఒక మిలియన్ డాలర్ల కలెక్షన్స్ సాధించిదని చెబితే నమ్మలేకపోయాను. ఇదంతా మీవల్లే సాధ్యమైంది. మీరు నాకు దూరంగా ఉన్నప్పటికీ నా హృదయంలో మాత్రం మీకు ప్రత్యేక స్థానం ఉంటుంది' అంటూ సమంత భావోద్వేగంగా తన ప్రసంగాన్ని ముగించారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతుంది.



## సత్తా చాటిన భారత అమ్మాయిలు

ఆసియా కప్ ఫుట్‌బాల్ టోర్నీకి క్వాలిఫై
థాయిలాండ్‌పై 2-1తో విజయం

**చియాంగ్ మై (థాయిలాండ్):** భారత మహిళల ఫుట్‌బాల్ జట్టు అసలు సమయంలో చెలరేగింది. క్వాలిఫయింగ్ టోర్నీలో సత్తా చాటి ఆసియా కప్‌కు అర్హత సాధించింది. 2003 తర్వాత మన మహిళలు ఆసియా కప్ నేరుగా అర్హత సాధించడం ఇదే తొలిసారి. శనివారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 2-1 గోల్స్ తేడాతో ఆతిథ్య జట్టు థాయిలాండ్‌ను ఓడించింది. భారత్ తరఫున సంగీత బస్‌ఫోర్ రెండు గోల్స్ (28వ నిమిషం, 78వ నిమిషం) సాధించడం విశేషం. థాయిలాండ్ తరఫున చట్‌చవాన్ రాడ్‌థాంగ్ ఏకైక గోల్ (47వ నిమిషం) నమోదు చేసింది.

ఈ మ్యాచ్‌కు ముందు ఇరు జట్ల మధ్య గోల్ వ్యత్యాసం కూడా (+22) కూడా సమానంగా ఉండటంతో ఇరు జట్లూ తప్పనిసరిగా గెలవాలనే లక్ష్యంతో బరిలోకి దిగాయి. 'ఫిఫా' ర్యాంకింగ్స్‌లో భారత్‌కంటే 24 స్థానాలు ముందున్న థాయిలాండ్ ఫేవరెట్‌గా బరిలోకి దిగింది. అయితే మన అమ్మాయిల పట్టుదలకు విజయం వరించింది. గతంలో భారత్ ఎప్పుడూ థాయిలాండ్‌ను ఓడించలేదు.

క్వాలిఫయింగ్ టోర్నీలో గ్రూప్ 'బి' నుంచి ఆడిన నాలుగు మ్యాచ్‌లలోనూ భారత మహిళలు విజయం సాధించి అగ్రస్థానంతో ముందంజ వేయడం విశేషం. టోర్నీలో గత మూడు మ్యాచ్‌లలో ఇరాక్, మంగోలియా, తిమోర్ లెస్టలను భారత్ ఓడించింది. ఆసియా కప్ టోర్నీ 2026లో ఆస్ట్రేలియాలో జరుగుతుంది.



# ఆకాశ్ అదరహో.. ఇంగ్లాండ్ 271 ఆలౌట్..
# రెండో టెస్టులో భారత్ ఘన విజయం

**ఎడ్జ్‌బాస్టన్:** ఇంగ్లాండ్ గడ్డపై టీమ్ఇండియా అద్భుత విజయం సాధించింది. అండర్సన్ తెందూల్కర్ ట్రోఫీలో భాగంగా జరిగిన రెండో మ్యాచ్‌లో భారత్ 336 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో ఈ ఐదు టెస్టుల సిరీస్‌ను గిల్ సేన 11తో సమం చేసింది. ఎడ్జ్‌బాస్టన్‌లో టీమ్ఇండియాకు ఇది తొలి టెస్టు విజయం కావడం విశేషం. 608 పరుగుల లక్ష్యఛేదనలో రెండో ఇన్నింగ్స్‌లో ఓవర్‌నైట్ స్కోరు 72/3తో ఐదో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లాండ్.. 271 పరుగులకు ఆలౌటైంది. జేమీ స్మిత్ (88; 99 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సులు) ఒక్కడే పోరాడాడు. బ్రైడన్ కార్స్ (38), బెన్ స్టోక్స్ (33; 73 బంతుల్లో), ఓలీ పోప్ (24), హ్యారీ బ్రూక్ (23) పరుగులు చేశారు. భారత పేసర్ ఆకాశ్ దీప్ (6/99) ఇంగ్లిష్ జట్టు పతనాన్ని శాసించాడు. సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, జడేజా తలో వికెట్ పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 587, ఇంగ్లాండ్ 407 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

**అరివీర భయంకరమైన ఫామ్‌లో శుభ్‌మన్ గిల్.. ప్రమాదంలో ఆల్‌టైమ్ రికార్డు**

ప్రస్తుత ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అరివీర భయంకరమైన ఫామ్‌లో ఉన్నాడు. ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌ల్లోనే ఏకంగా 585 పరుగులు సాధించాడు. ఈ పర్యటనలో భారత్ ఇంకా మూడు టెస్ట్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. గిల్ ఇదే ఫామ్‌ను తదుపరి మ్యాచ్‌ల్లో కూడా కొనసాగిస్తే ఓ ఆల్‌టైమ్ రికార్డు బద్దలయ్యే ప్రమాదం ఉంది.అదేంటంటే.. ఐదు అంతకంటే తక్కువ మ్యాచ్‌ల ఓ సిరీస్‌లో (విదేశాల్లో) అత్యధిక పరుగుల రికార్డు. ప్రస్తుతం ఈ రికార్డు క్రికెట్ దిగ్గజం డాన్ బ్రాడ్‌మన్ (ఆస్ట్రేలియా) పేరిట ఉంది. బ్రాడ్‌మన్ 1930 ఇంగ్లండ్ పర్యటనలో 974 పరుగులు చేశాడు. 95 ఏళ్లుగా టెస్ట్ క్రికెట్‌లో ఇదే రికార్డుగా కొనసాగుతోంది.ఈ విభాగంలో రెండో స్థానంలో వాలీ హేమండ్ (ఇంగ్లండ్) ఉన్నాడు. హేమండ్ 1928/29 ఆసీస్ పర్యటనలో 905 పరుగులు చేశాడు. మూడో స్థానంలో ఆస్ట్రేలియాకు చెందిన నీల్ హార్వే ఉన్నాడు. హార్వే 1952/53 పర్యటనలో 834 పరుగులు చేశాడు. నాలుగో స్థానంలో విండీస్ బ్యాటింగ్ దిగ్గజం వివ్ రిచర్డ్స్ ఉన్నాడు. రిచర్డ్స్ 1976 ఇంగ్లండ్ పర్యటనలో 829 పరుగులు చేశాడు. ఐదో స్థానంలో వెస్టిండీస్‌కు చెందిన క్లైడ్ వాల్కాట్ ఉన్నాడు. వాల్కాట్ 1955 ఆస్ట్రేలియా పర్యటనలో 827 పరుగులు చేశాడు.

భారత్ తరఫున ఈ రికార్డు సునీల్ గవాస్కర్ పేరిట ఉంది. గవాస్కర్ 1970/71 వెస్టిండీస్ పర్యటనలో 4 మ్యాచ్‌ల్లో 774 పరుగులు చేశాడు. గవాస్కర్ తర్వాత ఈ రికార్డు విరాట్ కోహ్లి పేరిట ఉంది. విరాట్ 2014/15 ఆస్ట్రేలియా పర్యటనలో 692 పరుగులు చేశాడు.

భారత్ తరఫున విదేశీ టెస్ట్ సిరీస్‌ల్లో (ఐదు అంతకంటే తక్కువ మ్యాచ్‌లు) అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో గవాస్కర్, విరాట్ తర్వాతి స్థానాల్లో దిలీప్ సర్దేశాయ్ (1970/71 విండీస్ పర్యటనలో 642 పరుగులు), రాహుల్ ద్రవిడ్ (2003/04 ఆస్ట్రేలియా పర్యటనలో 619 పరుగులు), రాహుల్ ద్రవిడ్ (2002/03 ఇంగ్లండ్ పర్యటనలో 602 పరుగులు), మొహిందర్ అమర్‌నాథ్ (1982/83 విండీస్ పర్యటనలో 598 పరుగులు), విరాట్ కోహ్లి (2018 ఇంగ్లండ్ పర్యటనలో 593 పరుగులు)య ఉన్నారు. ప్రస్తుతం గిల్ (2025 ఇంగ్లండ్ పర్యటనలో 585 పరుగులు) వీరి తర్వాతి స్థానాల్లో ఉన్నాడు.

గిల్ ప్రస్తుత ఇంగ్లండ్ పర్యటనలో తొలి టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో 147 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 8.. రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో 269, రెండో ఇన్నింగ్స్‌లో 161 పరుగులు చేశాడు.



## కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లోనే ఇరగదీసిన మరో ప్లేయర్.. వరుస ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలు

టీమిండియా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ తన తొలి టెస్ట్ మ్యాచ్‌లోనే సెంచరీతో ఇరగదీసిన విషయం తెలిసిందే. లీడ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో గిల్ తొలి ఇన్నింగ్స్‌లో 147 పరుగులు చేశాడు. తాజాగా మరో ఆటగాడు కెప్టెన్‌గా తన తొలి టెస్ట్ ఇన్నింగ్స్‌లోనే సెంచరీతో చెలరేగాడు. వియాన్ ముల్డర్ సౌతాఫ్రికా కెప్టెన్‌గా తన తొలి ఇన్నింగ్స్‌లో మూడంకెల స్కోర్‌తో సత్తా చాటాడు. జింబాబ్వేతో ఇవాళ (జులై 6) ప్రారంభమైన రెండో టెస్ట్‌లో ముల్డర్ టీ విరామం సమయానికి 133 పరుగులతో అజేయంగా నిలిచాడు. అంతకుముందు టెస్ట్‌లో ముల్డర్ కేశవ్ మహారాజ్ సారథ్యంలో ఆటగాడిగా సెంచరీ చేశాడు. తొలి టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో 147 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆ మ్యాచ్‌లో ముల్డర్ బౌలర్‌గానూ రాణించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీశాడు. తొలి టెస్ట్ సందర్భంగా కేశవ్ మహారాజ్ గాయపడటంతో ముల్డర్‌కు అనూహ్యంగా కెప్టెన్సీ అవకాశం దక్కింది. పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా ఇదివరకే తనను తాను నిరూపించుకున్న ముల్డర్‌కు కెప్టెన్‌గా తనదైన ముద్ర వేసే అవకాశం కూడా దక్కింది.

27 ఏళ్ల ముల్డర్ 21 మ్యాచ్‌ల టెస్ట్ కెరీర్‌లో 3 సెంచరీలు, ఓ హాఫ్ సెంచరీ సాయంతో 31 సగటున 930 పరుగులు చేశాడు. అలాగే బౌలింగ్‌లో 35 వికెట్లు పడగొట్టాడు. ముల్డర్ దక్షిణాఫ్రికా జట్టులో ఆల్ ఫార్మాట్ ఆటగాడిగా స్థిరపడ్డాడు. 25 వన్డేల్లో 2 హాఫ్ సెంచరీల సాయంతో 276 పరుగులు, 22 వికెట్లు.. 11 టీ20ల్లో 105 పరుగులు, 8 వికెట్లు తీశాడు. ముల్డర్ ఇటీవలే ఐపీఎల్ అరంగేట్రం కూడా చేశాడు. 2025 సీజన్‌లో అతను సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఓ మ్యాచ్ ఆడాడు. ఇందులో 9 పరుగులు చేసి, వికెట్లేమీ తీయలేదు. ముల్డర్ ఇటీవల డబ్ల్యూటీసీ గెలిచిన సౌతాఫ్రికా జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ఆ మ్యాచ్‌లో అతను 33 పరుగులు చేసి ఓ వికెట్ తీశాడు. ప్రస్తుతం రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం సౌతాఫ్రికా జింబాబ్వేలో పర్యటిస్తుంది. ఈ సిరీస్ కోసం సౌతాఫ్రికా మేనేజ్‌మెంట్ యువ ఆటగాళ్లకు అవకాశం ఇచ్చింది. డబ్ల్యూటీసీ గెలిచిన జట్టులోని సీనియర్లకు విశ్రాంతినిచ్చి కేశవ్ మహారాజ్‌ను సారథిగా నియమించింది. ఈ సిరీస్లో సీనియర్లు లేకున్నా సౌతాఫ్రికా తొలి టెస్ట్‌లో అదిరిపోయే విజయం సాధించింది. తొలి మ్యాచ్‌లో యువ ఆటగాళ్లు చెలరేగడంతో సౌతాఫ్రికా 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.ప్రస్తుతం జరుగుతున్న రెండో టెస్ట్‌లో సౌతాఫ్రికా తొలుత బ్యాటింగ్ చేస్తూ 59 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 267 పరుగులు చేసింది. వియాన్ ముల్డర్ 154, తొలి టెస్ట్ సెంచరీ హీరో లుహాన్ డ్రి ప్రిటోరియస్ 16 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. సౌతాఫ్రికా ఇన్నింగ్స్‌లో మరో ఆటగాడు డేవిడ్ బెడింగ్హామ్ (82) సెంచరీకి చేరువలో ఔటయ్యాడు. టోని డి జోర్జి 10, అరంగేట్రం ఓపెనర్ లెసెగొ సెనోక్వానే 3 పరుగులకు ఔటయ్యారు. జింబాబ్వే బౌలర్లలో చివంగ 2, మసకద్జ ఓ వికెట్ పడగొట్టారు.

## డిఫెండింగ్ చాంప్ క్రెజికోవా అవుట్

**ప్రిక్వార్టర్స్‌లో స్వియాటెక్, సినెర్**
**మూడో రౌండ్లో రిబాకినా ఓటమి**
**వింబుల్డన్ టోర్నీ**

**లండన్:** ఈ వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో సీడెడ్ స్టార్ల పరాజయాల పరంపర కొనసాగుతోంది. మహిళల సింగిల్స్‌లో డిఫెండింగ్ చాంపియన్, 17వ సీడ్ బార్బర క్రెజికొవా (చెక్ రిపబ్లిక్)కు మూడో రౌండ్లోనే చుక్కెదురైంది. ఆమెతో పాటు 11వ సీడ్ రిబాకినా (కజకిస్తాన్), 16వ సీడ్ కసట్కినా (ఆ్రస్టేలియా), లోకల్ స్టార్ ఎమ్మా రాడుకాను (బ్రిటన్)ల ఆట కూడా ముగిసింది. టాప్‌సీడ్ సబలెంక, ఎనిమిదో సీడ్ స్వియాటెక్, ఏడో సీడ్ అంద్రీవా ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించారు. పురుషుల సింగిల్స్‌లో ప్రపంచ నంబర్‌వన్ యానిక్ సినెర్ సునాయాస విజయంతో ప్రిక్వార్టర్స్ చేరాడు. 11వ సీడ్ డిమినార్, 19వ సీడ్ దిమిత్రోవ్‌లు కూడా ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లారు.

మూడు గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల చాంపియన్, టాప్ సీడ్ సినెర్ (ఇటలీ) 6-1, 6-3, 6-1తో స్పెయిన్‌కు చెందిన మార్టినెజ్‌పై వరుస సెట్లలో గెలుపొందాడు. డిమినార్ (ఆ్రస్టేలియా) 6-4, 7-6 (7/5), 6-3తో హొల్మ్‌గ్రెన్ (డెన్మార్క్)పై, దిమిత్రోవ్ (బల్గేరియా) 6-3, 6-4, 7-6 (7/0)తో సెబాస్టియన్ అఫ్‌నెర్ (ఆ్రస్టియా)పై, మారిన్ సిలిచ్ (క్రొయేషియా) 6-3, 3-6, 6-2, 6-4 జేమే మునర్ (స్పెయిన్)పై విజయం సాధించారు. 25వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ లక్ష్యంతో బరిలోకి దిగిన సెర్బియన్ దిగ్గజం నొవాక్ జొకోవిచ్ సునాయాస విజయంతో ప్రిక్వార్టర్స్ చేరాడు. ఆరో సీడ్ జొకో 6-3, 6-0, 6-4తో కెక్మనోవిచ్ (సెర్బియా)పై విజయం సాధించాడు.

**క్రెజికొవా మూడో రౌండ్లోనే...**

చెక్ రిపబ్లిక్ స్టార్, 17వ సీడ్ క్రెజికొవా టైటిల్ నిలబెట్టుకునే పోరాటానికి పదో సీడ్ ఎమ్మా నవారో (అమెరికా) చెక్‌పెట్టింది. మూడో రౌండ్లో నవారో 2-6, 6-3, 6-4తో క్రెజికొవాను ఓడించింది. 2021 ఫ్రెంచ్ ఓపెన్ చాంపియన్ క్రెజికొవాకు ఈ ఏడాది కలిసిరావడం లేదు. ఈ సీజన్ ఆరంభ గ్రాండ్‌స్లామ్ ఆ్రస్టేలియా ఓపెన్‌కు గైర్హాజరైన ఆమె ఫ్రెంచ్ ఓపెన్‌లో రెండో రౌండ్లోనే వెనుదిరిగింది. ఇప్పుడు ఇక్కడా పేలవ ప్రదర్శనతోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఏనాడు వింబుల్డన్‌లో తొలిరౌండ్ అడ్డంకిని దాటలేకపోయిన క్లారా టౌసన్ (డెన్మార్క్) ఈ సారి ప్రిక్వార్టర్స్ చేరింది. ఆమె 7-6 (8/6), 6-3తో వింబుల్డన్ (2022) మాజీ చాంపియన్, ఆ్రస్టేలియా ఓపెన్ (2023) మాజీ రన్నరప్ ఎలీనా రిబాకినా (కజకిస్తాన్)ను కంగుతినిపించింది. దీంతో గతేడాది సెమీఫైనలిస్ట్ అయిన రిబాకినా ఆట ఈ సీజన్‌లో మూడో రౌండ్‌తోనే ముగిసింది. ఈ ఏడాది ఆ్రస్టేలియా, ఫ్రెంచ్ ఓపెన్‌లలో ప్రిక్వార్టర్స్ చేరిన రిబాకినా... ఆల్ ఇంగ్లండ్ చాంపియన్‌షిప్‌లో నిరాశపరిచింది. ఓవరాల్‌గా వింబుల్డన్‌లోనే ఆమెకిది పేలవ ప్రదర్శన. ఇక్కడ 2021 నుంచి ఆడుతున్న ఆమె ఆ ఏడాది ప్రిక్వార్టర్స్ చేరింది. మరుసటి ఏడాది విజేతగా నిలిచింది. 2023, 2024లలో క్వార్టర్స్, సెమీస్ వరకు పోరాడింది.

**స్వియాటెక్, అంద్రీవా అలవోకగా...**

మహిళల సింగిల్స్‌లో ఎనిమిదో సీడ్ ఇగా స్వియాటెక్ (పోలండ్), అంద్రీవా (రష్యా) సునాయాస విజయాలతో ప్రిక్వార్టర్స్ చేరారు. ఐదు గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల చాంపియన్ స్వియాటెక్ 6-2, 6-3తో కొలిన్స్ (అమెరికా)



పై విజయం సాధించగా, ఏడో సీడ్ మిర్ర అంద్రీవా (రష్యా) కూడా 6-1, 6-3తో హెయిలీ బాప్టిస్ట్ (అమెరికా)పై వరుస సెట్లలో నెగ్గింది. ఈ సీజన్ ఆ్రస్టేలియా, ఫ్రెంచ్ ఓపెన్‌ల రన్నరప్ ప్రపంచ నంబర్‌వన్ సబలెంక (బెలారస్) 7-6 (8/6), 6-4తో రాడుకానుపై గెలుపొందింది.

**భారత జోడీలకు నిరాశ**

పురుషుల డబుల్స్‌లో భారత ఆటగాళ్లకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. యూకీ బాంబ్రీ తన అమెరికా భాగస్వామితో కలిసి మూడో రౌండ్లోకి దూసుకెళ్లగా, రిత్విక్ బొల్లిపల్లి, శ్రీరామ్ బాలాజీ జోడీలకు రెండోరౌండ్లో చుక్కెదురైంది. యూకీ బాంబ్రీ-రాబర్ట్ గాలోవే (అమెరికా) ద్వయం 6-3, 7-6 (8/6)తో నునొ బోర్జెస్ (పోర్చుగల్)-మార్కస్ గిరోన్ (అమెరికా) జంటపై గెలిచింది. రిత్విక్-నికోలస్ బారియెంటోస్ (కొలంబియా) జోడీ 4-6, 6-7 (7/9)తో ఆరో సీడ్ జో సలిస్‌బురి-నియోల్ స్కుప్‌స్కీ (బ్రిటన్) జంట చేతిలో ఓటమి పాలైంది. శ్రీరామ్ బాలాజీ-మిగెల్ రెయిస్ (మెక్సికో) ద్వయం 4-6, 4-6తో నాలుగో సీడ్ మార్సెల్ గ్రెనొల్లర్స్ (స్పెయిన్)-హొరాసియో జెకొల్లస్ (అర్జెంటీనా) జోడీ చేతిలో పరాజయం చవిచూసింది.

## ఎడ్జ్‌బాస్టన్.. కోహ్లీని వెనక్కి నెట్టేస్తారా? 39 ఏళ్ల బౌలింగ్ రికార్డు బ్రేక్ అవుతుందా?

ఇంగ్లాండ్ టీమ్ఇండియా జట్ల మధ్య రెండో టెస్టుకు వేదిక బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ మైదానం. ఇప్పటి వరకు టీమ్ఇండియా ఇక్కడ ఒక్క టెస్టులోనూ గెలవలేదు. అసలే తొలి టెస్టు ఓటమితో ఇబ్బంది పడుతోన్న భారత్‌కు పెద్ద సవాల్ తప్పదు. ఇలాంటి కఠినమైన పిచ్‌పైనా సెంచరీలు చేసిన భారత బ్యాటర్లూ ఉన్నారు. వారిలో ఇద్దరు రిటైర్‌మెంట్ కాగా.. మరో ఇద్దరు ప్రస్తుత జట్టులో సభ్యులుగా ఉన్నారు. అలాగే ఇక్కడ అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా దాదాపు 30 ఏళ్లనుంచి ఒకరి పేరే కొనసాగుతుండటం గమనార్హం. మరి ఆ ఆటగాళ్లు ఎవరు..? ఆ రికార్డులు ఏంటో తెలుసుకుందాం..

**విరాట్ టాప్ స్కోరర్..**

ఎడ్జ్‌బాస్టన్ వేదికగా టెస్టు చరిత్రలో 86 సెంచరీలు నమోదు కాగా.. భారత్ నుంచి నలుగురు మాత్రమే ఉన్నారు. ఇంగ్లాండ్‌పై క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా ఈ జాబితాలో ఉన్నారు. సచిన్ (1996లో 122 పరుగులు), విరాట్ కోహ్లీ (2018లో 149 పరుగులు), రిషభ్ పంత్ (2022లో 146 పరుగులు), రవీంద్ర జడేజా (2022లో 104 పరుగులు) శతకాలు చేశారు. అన్ని మ్యాచుల్లోనూ భారత్ ఓడిపోయింది. కోహ్లీ రికార్డును అధిగమించాలంటే గత టెస్టులో సెంచరీలు చేసిన బ్యాటర్లకు ఛాన్స్ ఉంది.

**ఇప్పటికీ చేతన్ శర్మ పేరిటే..**

ఎడ్జ్‌బాస్టన్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ ఇం



గ్లాండ్‌కు చెందిన జేమ్స్ అండర్సన్. ఈ మాజీ పేసర్ 14 మ్యాచుల్లో 52 వికెట్లు తీశాడు. ఇక భారత్ తరఫున ఎవరో తెలిస్తే ఇప్పటికీ ఆశ్చర్యం కలగకమానదు. చేతన్ శర్మ అనే మాజీ బౌలర్ 10 వికెట్లతో టాపర్‌గా కొనసాగుతున్నాడు. ఇవన్నీ ఒకే మ్యాచ్‌లో తీయడం ఇప్పటికీ భారత్ తరఫున ఘనతే. దాదాపు 39 ఏళ్ల కిందట.. 1986లో.. ఈ మ్యాచ్‌లో ఆ రికార్డును చెరిపేయడం చాలా కష్టమే. బుమ్రా తుది జట్టులో ఉంటే ఏమైనా సాధ్యపడేదేమో కానీ.. అతడు ఆడటంపై అనుమానాల నేపథ్యంలో ఇతర బౌలర్లపై ఆశలు తక్కువే.

**మరికొన్ని విశేషాలు..**

ఎడ్జ్‌బాస్టన్‌లో 56 టెస్టులు జరిగాయి. ఇందులో తొలుత బ్యాటింగ్ చేసిన జట్టు 29 మ్యాచుల్లో గెలిచింది. మరో 12 సార్లు మొదట బౌలింగ్ తీసుకున్న టీమ్ విజయం సాధించింది. 15 మ్యాచులు డ్రాగా ముగిశాయి.ఇక్కడ అత్యధిక స్కోరు ఇంగ్లాండ్‌దే. భారత్‌పై 2011లో 710/7 స్కోరు చేసింది. ఇక పాకిస్థాన్ అత్యల్ప స్కోరు చేసిన టీమ్‌గా నిలిచింది. 2010లో ఇంగ్లాండ్‌పై 72 పరుగులకే పరిమితమైంది.

ఎడ్జ్‌బాస్టన్‌లో అత్యధికంగా భారత్ 416 పరుగులు చేసింది. అదీనూ 1989లో కావడం గమనార్హం. ఇటీవల అంటే 2018లో 274 పరుగులు చేసింది. రెండు మ్యాచుల్లోనూ టీమ్ఇండియా ఓడింది.

ఈ మైదానంలో భారత్‌పై ఇంగ్లాండ్ 2022లో 378 పరుగులను ఛేదించి విజయం సాధించింది. జానీ బెయిర్ స్టో సెంచరీతో తన జట్టును గెలిపించాడు. ఇప్పటి వరకు ఇదే అత్యధిక లక్ష్య ఛేదన.